


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 9 సంచిక : 139 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : కాకినాడ | శనివారం 24 జనవరి 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :9 ISSUE : 139 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : KAKINADA | SAT 24 JANUARY 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## అమెరికా టారిఫ్‌లపై కనీసం నోరెత్తరు

### మోడీ సర్కార్‌పై రాహుల్ గాంధీ ఫైర్



**పెన్ పవర్ డెస్క్:** మోడీ సర్కార్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. మోడీ పరిపాలనలో భారత ఆర్థిక వ్యవస్థ డెడ్ ఎకానమీగా మారిందని విమర్శించారు. అమెరికా సుంకాలు భారత వస్త్ర పరిశ్రమను తీవ్రంగా దెబ్బ తీస్తున్నాయని.. వస్త్ర ఎగుమతిదారులకు కేంద్రం ఆదుకోవడం లేదని మండిపడ్డారు. భారత ఆర్థిక వ్యవస్థపై భారం పడుతున్న సుంకాల సమస్యను మోడీ సర్కార్ పరిష్కరించడం లేదని నిప్పులు చెరిగారు. హర్యానాలోని ఒక వస్త్ర కర్మాగారాన్ని శుక్రవారం (జనవరి 22) రాహుల్ గాంధీ సందర్శించారు.

- మిగతా 2లో

## ట్రంప్ వ్యాఖ్యలు పూర్తిగా అబద్ధం

- తన వల్లే ఇరాన్‌లో 800 మందికి పైగా ఉరిశిక్షలు ఆగిపోయాయన్న ట్రంప్
- తాము మరణ శిక్షల నిర్ణయమే తీసుకోలేదన్న మొవాహెది
- తప్పుదారి పట్టించే ప్రచారం చేయవద్దని మీడియాకు విన్నపం



- మిగతా 2లో

## భారత బ్యాడ్మింటన్ దశ దిశ మార్చిన క్రీడాకారిణి సైనా



- సైనా నెహ్వాల్‌పై మంత్రి నారా లోకేశ్ ప్రశంసల జల్లు
- భారత బ్యాడ్మింటన్ గతిని మార్చిన క్రీడాకారిణి అని కితాబు
- సైనా క్రీడా ప్రస్థానం యువతకు ఆదర్శమని వెల్లడి
- ఆమె తదుపరి ప్రయాణం విజయవంతం కావాలని ఆకాంక్ష

**పెన్ పవర్ డెస్క్:** ప్రముఖ బ్యాడ్మింటన్ స్టార్ సైనా నెహ్వాల్ ఆట నుంచి వైదొలగిన సందర్భంలో ఏపీ మంత్రి నారా లోకేశ్ ఆమెపై ప్రశంసల వర్షం కురిపించారు. భారత క్రీడా రంగానికి ఆమె చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడుతూ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. సైనా నెహ్వాల్ నిజమైన మార్గదర్శకురాలని, భారత బ్యాడ్మింటన్ దశ దిశను మార్చిన ఘనత ఆమెకే దక్కుతుందని లోకేశ్ పేర్కొన్నారు. కేవలం తన పట్టుదల, అత్యుత్తమ ఆటతీరుతో భారత బ్యాడ్మింటన్‌ను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లారని మంత్రి ప్రశంసించారు. సైనా క్రీడా ప్రయాణం

- మిగతా 2లో

## మా వైపు నుంచి ప్రయత్నిస్తున్నాం...

### బ్యాంకర్లు కూడా సహకరించాలి

- దావోస్ పర్యటన ముగించుకుని నేరుగా ఎస్ఎల్బీసీ సమావేశానికి హాజరైన సీఎం
- టిడ్కో ఇళ్ల రుణాలకు సంబంధించి సాంకేతిక సమస్యల పరిష్కారానికి చర్యలు
- ఎంఎస్ఎంఈలకు ఊతమిస్తేనే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని వెల్లడి
- డ్వాక్రా సంఘాల ఖాతాలపై విధిస్తున్న 15 రకాల ఛార్జీలను తగ్గించాలని సూచన
- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు రూ.10 కోట్లు విరాళమిచ్చిన యూనియన్ బ్యాంక్



**పెన్ పవర్ డెస్క్:** "టిడ్కో ఇళ్ల విషయంలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వల్ల వేలాది మంది లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించి, పేదలకు అండగా నిలిచేందుకు మా ప్రభుత్వం తరఫున శాయశక్తులా ప్రయత్నిస్తున్నాం. లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసే విషయంలో ఉన్న సాంకేతిక ఇబ్బందులను తొలగించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ క్రమంలో బ్యాంకర్లు కూడా ఉదారంగా వ్యవహరించి మాకు సహకరించాలి..." అని ముఖ్యమంత్రి చంద్రబాబు బ్యాంకర్లకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడమే తమ లక్ష్యమని, ఇందుకు బ్యాంకులు పూర్తి స్థాయిలో భాగస్వామ్యం కావాలని ఆయన ఆకాంక్షించారు. దావోస్ పర్యటనను విజయవంతంగా ముగించుకుని శుక్రవారం రాష్ట్రానికి చేరుకున్న ముఖ్యమంత్రి, ఏమాత్రం విశ్రాంతి తీసుకోకుండా నేరుగా సచివాలయంలో జరిగిన 233, 234వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల (ఎస్ఎల్బీసీ) సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా 2025-26 వార్షిక రుణ ప్రణాళిక అమలు, ఎంఎస్ఎంఈలు, వ్యవసాయ రుణాల తీరుతెన్నులపై సుదీర్ఘంగా సమీక్షించారు.

**ఎంఎస్ఎంఈలే ఆర్థిక ప్రగతికి ఇంజిన్లు**

రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) బలోపేతం కావడం అత్యంత ఆవశ్యకమని సీఎం స్పష్టం చేశారు. అభివృద్ధి ఫలాలు సమాజంలోని అట్టడుగు వర్గాలకు చేరాలంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందన్నారు.
"బలహీన వర్గాలకు చేయూతనిచ్చే ఎంఎస్ఎంఈలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వండి. వీటిని ప్రోత్సహిస్తే ప్రాథమిక రంగంతో పాటు పారిశ్రామిక, సేవా రంగాలు కూడా సమాంతరంగా అభివృద్ధి చెందుతాయి. పేద, ధనికుల మధ్య అంతరాలు తగ్గాలంటే బడుగు వర్గాలకు ఆర్థిక చేయూత అందాలి," అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఇప్పటివరకు ఎంఎస్ఎంఈలకు రూ. 95,714 కోట్ల మేర రుణాలు జారీ చేసినట్లు బ్యాంకర్లు ఈ సందర్భంగా సీఎంకు వివరించారు.

**నమ్మకమే పెట్టుబడి... బ్రాండింగే బలం**

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గాడి తప్పిందని, విచ్చలవిడిగా అప్పులు తేవడం వల్ల వడ్డీ భారం పెరిగిందని సీఎం గుర్తు చేశారు. అయితే, ప్రస్తుతం తమ ప్రభుత్వంపై ఉన్న క్రెడిబిలిటీ కారణంగా తక్కువ వడ్డీలకే రుణాలు తెచ్చుకునే వెసులుబాటు కలిగిందన్నారు.
"క్రెడిబిలిటీ, బ్రాండింగ్‌కు మేం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. రాష్ట్రంలో రూ.2 లక్షల కోట్ల మేర రుణాలను రీ-షెడ్యూల్ చేసుకునే అవకాశం ఉంది. ఇప్పటి వరకు రూ.49 వేల కోట్ల రుణాలను రీ-షెడ్యూల్ చేయడం ద్వారా రూ.1108 కోట్ల మేర ఆదా చేసుకోగలిగాం," అని సీఎం వివరించారు. ప్రజలకు భరోసా ఇచ్చేలా పాలన సాగుతోందని,

- మిగతా 2లో

## జగన్ ఫొటోను తీసేయడం తప్ప కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేదు

- చంద్రబాబు చేపట్టిన భూసర్వే ఓ దిక్కుమాలిన సర్వే అన్న పేర్ని నాని
- కూటమి ప్రభుత్వం ఒక్క కొత్త పాస్‌బుక్ అయినా ఇచ్చిందా అని ప్రశ్న
- జగన్ చేపట్టిన సమగ్ర భూ సర్వేలో ఎలాంటి లోపాలు లేవని వ్యాఖ్య



**పెన్ పవర్ డెస్క్:** చంద్రబాబు చేపట్టిన భూ సర్వే దిక్కుమాలిన సర్వే అంటూ వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో రైతులకు ఏ ఒక్క సమస్యనైనా పరిష్కరించిందా అని ప్రశ్నించారు. జగన్ హయాంలో చేపట్టిన

- మిగతా 2లో

## నా పరిస్థితే ఇలా ఉంటే కార్యకర్తల గతేంటి?

### హోం మంత్రి అనితపై జేసీ అసంతృప్తి



- తన గన్ లైసెన్స్ రెన్యూవల్ చేయడం లేదని జేసీ ప్రభాకర్ రెడ్డి ఆరోపణ
- ఎన్ని లేఖలు రాసినా హోం మంత్రి అనిత స్పందించడం లేదని వ్యాఖ్య
- ఇది ఎమ్మెల్యేను, తనను అవమానించడమేనని జేసీ ఆవేదన

- మిగతా 2లో



## ఇరాన్ పై కమ్ముకుంటున్న యుద్ధ మేఘాలు...

### భారీగా ఆయుధాలు తరలిస్తున్న అమెరికా!

- ఇరాన్ అణు కార్యక్రమం కొనసాగిస్తే మళ్లీ దాడులు తప్పవన్న ట్రంప్
- అమెరికా హెచ్చరికలతోనే ఇరాన్ ఉరిశిక్షలు నిలిపివేసిందన్న వాదన
- మధ్యప్రాచ్యానికి తరలివస్తున్న భారీ యుద్ధ విమాన వాహక నౌకలు
- ఇరాన్ అల్లర్లలో 20 వేల మందికి పైగా మరణించినట్లు అంచనా
- శాంతి స్థాపన కోసం 'బోర్డ్ ఆఫ్ పీస్' ఏర్పాటు చేసినట్లు ప్రకటన

- మిగతా 2లో

## కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోండి

- అమరావతికి రాజధాని హోదా కల్పించడంలో కేంద్రం తాత్సారం చేస్తోందన్న షర్మిల
- రాష్ట్రానికి ప్రాజెక్టులు, నిధులు రావడం లేదని విమర్శ
- మోదీకి మద్దతుగా నిలవాల్సిన అవసరం ఏముందని ప్రశ్న

- మిగతా 2లో



## కేటీఆర్ చాలా దుర్మార్గుడు..

### ఆయనకు క్యారెక్టర్ ఎక్కడుంది..?

**పెన్ పవర్ డెస్క్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్ర విమర్శలు చేశారు. కేటీఆర్ చాలా దుర్మార్గుడు అని.. ఆయనకు క్యారెక్టర్



- మిగతా 2లో

## కేరళలో మార్పు అనివార్యం..

### అక్కడ బీజేపీ విజయం ఒక నగరంతో ప్రారంభమైంది

- గుజరాత్‌లోనూ బీజేపీ విజయం ఒక నగరం నుంచే ప్రారంభమైందన్న మోదీ
- కేరళలో ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌ల అవినీతిని అంతం చేస్తామన్న ప్రధాని
- కేరళ ప్రజలు అభివృద్ధి, సుపరిపాలన ఇచ్చే బీజేపీ వైపు చూడాలని వ్యాఖ్య

- మిగతా 2లో



## మేడారం జాతరపై కేంద్రం ఫోకస్..

### రూ.3 కోట్ల 70 లక్షలు విడుదల

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేక చొరవ
- విడుదల చేసిన గిరిజన, పర్యాటక మంత్రిత్వ శాఖలు



**పెన్ పవర్ డెస్క్:** గిరిజన కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చొరవతో కేంద్ర పర్యాటక మంత్రిత్వ, గిరిజన మంత్రిత్వ శాఖలు రూ.3 కోట్ల 70లక్షలు విడుదల చేశాయి.

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# దేశభక్తిని పొందించిన జనగణమన

భారత జాతీయ గీతంగా జనగణమన 1911లోరవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన, మొదటిసారి పాడిన గీతాన్ని 1950 జనవరి 24న రాజ్యాంగ సభ స్వీకరించిన రోజు. జనగణమన భారత జాతీయగీతం. నోబెల్ బహుమతి గ్రహీత, రవీంద్రనాథ్ టాగోర్ రాసిన బెంగాలీ గీతం లోని మొదటి భాగం ఇది. భారత జాతీయగీతం సంస్కృత పద భూయిష్టమైన బెంగాలీ భాషలో ఉంది. 1911 డిసెంబర్ 27 న కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో మొదటి సారిగా పాడారు. 1912 జనవరి లో ఈ గీతాన్ని "తత్వ భోదిని" అనే పత్రిక "భారత విధాత" అనే పేరుతో ప్రచురించింది. 1950 జనవరి 24 న జాతీయగీతంగా రాజ్యాంగ సభ స్వీకరించింది. ఈ గీతానికి సంగీత బాణీ కూడా ముందుగా ఠాగూర్ సృష్టించారు. బాణీ కనుగుణంగా ఈ గీతాలాపన చేసేందుకు 52 సెకండ్లు పడుతుంది. అప్పుడప్పుడు మొదటి, చివరి పాదాలను మాత్రమే పాడే పద్ధతి కూడా ఉంది. దీనికి 20 సెకండ్లు పడుతుంది. భారతదేశ జాతీయగీతం 'జనగణమన' గీతాన్ని విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ నిజానికి 1911లోనే రాశారు. అదే ఏడాది డిసెంబర్ 27న కోల్‌కతాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలలో కూడా దానిని ఆలపించారు. ఆ తర్వాత కూడా జాతీయోద్యమం నేపథ్యంలో ఆ గీతాన్ని అనేక సార్లు, అనేక వేదికల మీద ఆలపించారు. అయితే ఇప్పుడు మనం వినే ట్యూన్‌లో కాకుండా, నిర్దిష్టమైన స్వర కల్పన లేకుండా, ఎవరికి నచ్చిన రాగంలో వాళ్లు పాడుకునే వారు. జనగణమనకు ఆ స్వరాన్ని కట్టింది ఒక ఐరిష్ జాతీయురాలైతే... దానికి వేదికైంది చిత్తూరు జిల్లా మదనపల్లె అనే విషయం చాలా మందికి తెలియని తెలియదు. భారత స్వాతంత్రోద్యమాన్ని బలపరిచిన డాక్టర్ అనీబిసెంట్ మదనపల్లెలో థియోసాఫికల్ కాలేజీని స్థాపించారు. ఐరిష్ జాతీయుడైన ప్రముఖ విద్యావేత్త జేమ్స్ హెన్రీ కజిన్స్ దాని ప్రిన్సిపాల్‌గా ఉండేవారు. లండన్ మ్యూజిక్ కాలేజీలో చదువుకున్న ఆయన భార్య మార్గరెట్ కజిన్స్ అక్కడ సంగీతాన్ని నేర్పించేవారు. 1919లో దక్షిణ భారతదేశ పర్యటనలో ఉన్న రవీంద్రనాథ్ ఠాగూర్ ఒకరోజు బెంగళూరు చేరుకున్నారు. అక్కడ ఉన్నపుడే ఆయనకు మదనపల్లె వాతావరణం, జేమ్స్ కజిన్స్ కవిత్వం అంటే చాలా ఇష్టమైన ఠాగూర్, కజిన్స్ అక్కడే ఉన్న విషయం తెలుసుకుని, ఆయన విశ్రాంతి కోసం మదనపల్లెలోని థియోసాఫికల్ కాలేజీ చేరుకున్నారు. ఠాగూర్‌కు ప్రశాంత వాతావరణం కలిగిన థియోసాఫికల్ కాలేజీలో ప్రతి బుధవారం భోజనాల తర్వాత విద్యార్థులంతా కలిసి పాటలు పాడేవాళ్లు. ఆ సమయంలో అక్కడే ఉన్న ఠాగూర్, ఒక కార్యక్రమంలో పాల్గొని, ఆ సందర్భంగా ఆయన స్వయంగా తన గొంతుకతో జనగణమన ఆలపించారు. ఠాగూర్ కంఠస్వరం నుంచి వెలువడిన ఆ పాటకు విద్యార్థులంతా గొంతు కలిపారు. మార్గరేట్ కజిన్స్ కూడా ఆ సమయంలో అక్కడే ఉండి, పాటలోని దేశభక్తిని, జాతీయ భావాన్ని గమనించారు. కానీ అప్పటికి జనగణమనను ఎవరికి వారే తోచిన రీతిలో పాడుకునే వారు. ఎవరూ రాగయుక్తంగా పాడ లేదు. కనుక దానిని తానే స్వరబద్ధం చేయాలని నిర్ణయించు కున్నారు. తెల్లవారి ఆమె ఠాగూర్‌ను కలిసి జనగణమనను స్వరబద్ధం చేయాలన్న తన కోరికను వెలిబుచ్చారు. దీనికి అంగీకరించిన ఠాగూర్, ఆమెకు ఆ పాట అర్థాన్ని వివరించారు. దానికి స్వరం ఎలా ఉంటే బాగుంటుందో సూచించారు. తర్వాత మార్గరేట్ కజిన్స్ తన విద్యార్థినుల సహాయంతో ప్రతి పదానికి అర్థం తెలుసుకుంటూ దానికి. బాణీ సమకూర్చారు. తర్వాత ఠాగూర్‌కు తాను కట్టిన స్వరాన్ని వినిపించారు. కొన్ని చిన్న చిన్న సంగీత పరికరాలతో విద్యార్థులు రాగయుక్తంగా పాడిన జనగణమన గీతాన్ని విన్న ఠాగూర్ ఆమెను ఎంతగానో అభినందించారు. బెంగాల్‌లో పుట్టిన జనగణమన గీతం మదనపల్లెలో స్వరాన్ని సమకూర్చు కున్నది. రవీంద్రనాథ్ ఠాగూర్ మదనపల్లెలో ఉన్న సమయంలోనే ఒక ఉదయాన థియోసాఫికల్ కాలేజీ ప్రాంగణం లోని చెట్టుకింద కూర్చుని జనగణమనను ఆంగ్లం లోనికి అనువదించారు కూడా. ఆ తర్వాత దానిని తన అందమైన చేతిరాతతో రాయడమే కాకుండా, కింది భాగంలో దాని పేరు 'మార్నింగ్ సాంగ్ ఆఫ్ ఇండియా' అని రాశారు. దాని కింద ఫిబ్రవరి 28, 1919 అని రాసి, సంతకం చేసి, మార్గరేట్ కజిన్స్‌కు బహుమానంగా ఇచ్చారు. మదనపల్లె కాలేజీ వదలివెళ్లే ముందు ఠాగూర్ దానిని 'దక్షిణ భారతదేశపు శాంతినికేతన్' అని కీర్తించారు. నిజానికి జనగణమన దేశభక్తి గేయం. 'జన గణ మన' ఇక నుంచీ మన కొత్త గణతంత్ర రాజ్యానికి జాతీయ గీతమనీ, దీన్ని అంతా గౌరవించి ఆదరించాలనీ 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ ఓ ప్రకటన చేశారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో మహోన్నత పాత్ర పోషించిన 'వందేమాతరం' గీతాన్ని కూడా జన గణ మనతో సమానంగా గౌరవించి ఆదరించాలి" అని ఆ రోజున రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. భారతదేశ రాజ్యాంగం ఆర్టికల్ 51ఏలో ఈ గీతాన్ని గౌరవించాలంటూ ప్రజలకు విజ్ఞప్తి చేసిన ప్రస్తావన కనిపిస్తుంది. "ప్రతి పౌరుడూ రాజ్యాంగానికి కట్టుబడి ఉండాలి. జాతీయ పతాకం, జాతీయ గీతం వంటి రాజ్యాంగ ఆదర్శాలు, లక్ష్యాలు, సంస్థలను గౌరవించాలి" అని ఈ చట్టం పేర్కొంటున్నది. ప్రార్థనగా, కృతజ్ఞతగా పఠించే 52 సెకన్ల ఈ చిన్న గీతానికి ఉన్నంత గుర్తింపు , భారత దేశంలో, ప్రపంచంలో కూడా మరే గీతానికీ లేదు. మన జాతీయ గీతం దేశ సమైక్యతకు సరైన ప్రతీకగా నిలిచింది. జాతీయ గీతం, జాతీయ పతాకం పట్ల గౌరవం, ప్రేమాభిమానాలు ప్రదర్శించడమంటే మాతృభూమిని గౌరవించు కోవడమే అవుతుంది. ఇది ప్రతి ఒక్కరిలో దేశభక్తిని, జాతీయ భావాన్ని నింపడానికి ఉపకరిస్తుంది. జనగణమన పాడినప్పుడు దాని అర్థాన్ని కూడా ఒక్కసారి మననం చేసుకోవాలి. దాని నేపథ్యాన్ని, అర్థాన్ని, ప్రాధాన్యతను గుర్తించి, తర్వాత తరం వారికి చేర్చాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

# కేటీఆర్ చాలా దుర్మార్గుడు.. ఆయనకు క్యారెక్టర్ ఎక్కడుంది..?

- మొదటి పేజీ తరువాయి

ఎక్కడుంద న్నాడు. బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్‌తో పాటు నిజామాబాద్‌లో కేటీఆర్ వివిధ రకాల నార్కోటిక్ సరఫరా పెంచిండని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లోని పబ్‌లు, క్లబ్‌లలో డ్రగ్స్ సప్లై పెంచిన ఘనత కేటీఆర్‌దని విమర్శించాడు. కేటీఆర్‌ను జైల్లో వేయకపోతే సీఎం రేవంత్ రెడ్డి నూటికి నూరు శాతం అమ్ముడుపోయినట్లేనని అన్నాడు.

శుక్రవారం (జనవరి 23) కోరుట్ల పట్టణంలో పలువురు వ్యాపారవేత్తలు, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎంపీ అర్వింద్ సమక్షంలో బీజేపీలో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాళేశ్వరం పేరుతో కోట్లు మింగింది ఎవరు..? ఢిల్లీ లిక్కర్ స్కామ్ చేసింది ఎవరు..? ఫార్ములా ఈ కార్ రేస్ స్కామ్ చేసిందెవరు..? ఫోన్ ట్యాపింగ్ చేయించిందెవరు..? పదేళ్లు తెలంగాణను దోచుకున్నది ఎవరని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో జరిగిన అవినీతి అక్రమాల్లో కేటీఆర్ హస్తం లేకుంటే ఆయన కాలు ఉందా లేక కేసీఆర్ ముక్కు ఉందా అని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇక్కడ కంపెనీలనే దావోస్ తీసుకెళ్లి అక్కడ ఫొటోలు దిగుతున్నాడని.. తెలంగాణకు పెట్టుబడులు వచ్చిందేమి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డిని సొంత పార్టీ తీవ్రంగా అవమానిస్తోందని అన్నారు. కష్టకాలంలో పార్టీ కోసం నిలబడ్డ జీవన్ రెడ్డిని ఈ వయసులో ఇబ్బంది పెట్టడం భావ్యం కాదని, ఆయనను కూర్చోబెట్టి మాట్లాడి సమస్య పరిష్కరించాలన్నారు. ఇక ఎమ్మెల్సీ ఎల్ రమణ, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఏ పార్టీలో ఉన్నారో వారికి కూడా తెలియదని ఎద్దేవా చేశారు. రైతులకు లాభం చేకూర్చడానికి పసుపు బోర్డు ప్రణాళిక బద్ధంగా పని చేస్తుందని తెలిపారు.

# మా వైపు నుంచి ప్రయత్నిస్తున్నాం... బ్యాంకర్లు కూడా సహకరించాలి

- మొదటి పేజీ తరువాయి

బ్యాంకర్లు కూడా అదే నమ్మకంతో ముందుకెళ్లాలని సూచించారు.

**రైతులకు, డ్వాక్రా మహిళలకు దన్ను**

వ్యవసాయ రంగానికి సంబంధించి ఇప్పటివరకు రూ. 2.96 లక్షల కోట్ల రుణాలు ఇచ్చినట్లు బ్యాంకర్లు వెల్లడించారు. అయితే, కౌలు రైతులకు, ప్రకృతి సేద్యానికి మరింత ప్రోత్సాహం అందించాలని సీఎం కోరారు. "డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసిన విధంగానే, ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను (ఫీూాం) తీర్చిదిద్దాలి. వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానంతో ముందుకెళుతున్నాం. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లే పరిస్థితి రాకూడదు" అని సీఎం స్పష్టం చేశారు. అలాగే, డ్వాక్రా గ్రూపుల బ్యాంక్ ఖాతాలపై ప్రస్తుతం 15 రకాల ఛార్జీలు వేస్తున్నారని, వీటిని తగ్గించి మహిళలకు ఊరట కల్పించాలని బ్యాంకర్లను ఆదేశించారు.

**ఇన్నోవేషన్ హబ్‌కు బ్యాంకుల క్యూ**

రాష్ట్రంలో స్టార్టప్‌ల ప్రోత్సాహానికి ఏర్పాటు చేస్తున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు బ్యాంకులు పెద్ద ఎత్తున మద్దతు తెలపడంపై సీఎం హర్షం వ్యక్తం చేశారు. అమరావతిలోని ప్రధాన హబ్‌కు యూనియన్ బ్యాంక్, రాజమండ్రికి ఎస్బీఐ, అనంతపురానికి కెనరా బ్యాంక్, విశాఖకు పంజాబ్ నేషనల్ బ్యాంక్, తిరుపతికి ఇండియన్ బ్యాంక్, విజయవాడకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులు సహకారం అందిస్తున్నాయని బ్యాంకర్లు తెలిపారు. లీడ్ బ్యాంకుగా వ్యవహరిస్తున్న యూనియన్ బ్యాంక్, తన సీఎస్సార్ నిధుల నుంచి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు రూ. 10 కోట్లు విరాళం ప్రకటించింది. అమరావతిని ఫైనాన్స్ హబ్‌గా మార్చేందుకు బ్యాంకులు తమ కార్యాలయాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సీఎం కోరారు. భూ రికార్డుల ప్రక్షాళన, క్యూఆర్ కోడ్ ఆధారిత పట్టాదార్ పాస్ పుస్తకాల జారీ ప్రక్రియను వివరించిన సీఎం, బ్యాంకులు కూడా ఖాతాల నిర్వహణలో క్యూఆర్ కోడ్ విధానాన్ని పరిశీలించాలని సూచించారు. ఇకపై జరిగే ఎస్ఎల్బీసీ సమావేశాలకు జిల్లాల కలెక్టర్లను కూడా ఆహ్వానించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, సీఎస్ విజయానంద్, వివిధ బ్యాంకుల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోండి

కేంద్ర ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. ఏపీకి ఆర్థికసాయం చేయడంలో, అమరావతికి రాజధాని హోదా కల్పించడంలో కేంద్రం తాత్సారం చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రానికి ఎంతో అన్యాయం జరుగుతోందని అన్నారు. కేంద్రాన్ని అభ్యర్థించడం కంటే... కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోవడమే బెటర్ అని చెప్పారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, నిధులు రావడం లేదని షర్మిల అన్నారు. ఇలాంటి సమయంలో ప్రధాని మోదీకి మద్దతుగా నిలవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం జరగక ముందే కేంద్ర ప్రభుత్వంతో పోరాడాలని సూచించారు. పేద ప్రజల ఉపాధిని నిర్వీర్యం చేసే జాతీయ ఉపాధి హామీ కొత్త చట్టానికి మద్దతు ఇవ్వడం దారుణమని అన్నారు. కొత్త చట్టంతో రాష్ట్రాలపై పెను ఆర్థిక భారం పడుతుందని చెప్పారు.

# ఇరాన్ పై కమ్ముకుంటున్న యుద్ధ మేఘాలు...

మధ్యప్రాచ్యంలో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయా? అంటే అవుననే సంకేతాలు వెలువడుతున్నాయి. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో పాల్గొన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇరాన్ లక్ష్యంగా మరోసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఇరాన్ తమ అణు కార్యక్రమాన్ని పునరుద్ధరిస్తే, అమెరికా నుంచి మరోసారి భీకర దాడులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. అణు ఆయుధాల తయారీకి ఇరాన్ ప్రయత్నిస్తే సహించేది లేదని, అవసరమైతే సైనిక చర్యకు వెనుకాడబోమని ట్రంప్ తేల్చిచెప్పారు.

**సైనిక మోహరింపుతో ఉద్రిక్తత**

ట్రంప్ హెచ్చరికలకు తగ్గట్టుగానే క్షేత్రస్థాయిలో అమెరికా సైనిక కదలికలు వేగవంతమయ్యాయి. అత్యాధునిక యుఎస్ఎస్ అబ్రహం లింకన్ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ స్ట్రైక్ గ్రూప్‌ను అమెరికా అరేబియన్ సముద్రం/పర్షియన్ గల్ఫ్ దిశగా తరలిస్తోంది. దీనికి తోడు ఎఫ్-15ఈ స్ట్రైక్ ఈగల్ జెట్‌లు, గగనతలంలోనే ఇంధనం నింపే కేసీ-135 ఎయిర్‌క్రాఫ్ట్‌లను అమెరికా సిద్ధం చేసింది. ఇరాన్ క్షిపణి దాడులను సమర్థంగా ఎదుర్కొనేందుకు థాడ్ (ꠀనూూాణ), పేట్రియాట్ వంటి శక్తివంతమైన యాంటీ మిస్సైల్ సిస్టమ్స్‌ను మధ్యప్రాచ్యంలో మోహరించారు. ఇజ్రాయెల్, ఖతార్ వంటి మిత్రదేశాల్లో కూడా రక్షణ వ్యవస్థలను అమెరికా మరింత పటిష్టం చేయడం గల్ఫ్ ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్తతకు అద్దం పడుతోంది.

**అణు కేంద్రాలపై ఆందోళన**

గత ఏడాది జూన్‌లో అమెరికా ఇరాన్ అణు కేంద్రాలపై దాడులు జరిపిన సంగతి తెలిసిందే. ఫోర్డో అణు కేంద్రంపై జరిగిన బంకర్ బస్టర్ దాడుల తర్వాత అక్కడి నుంచి సుమారు 400 కిలోల సుసంపన్న యురేనియం అదృశ్యమైందన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. గత ఏడు నెలలుగా అంతర్జాతీయ అణు శక్తి సంస్థ తనిఖీలు నిలిచిపోవడంతో ఇరాన్ రహస్యంగా అణు ఆయుధాలను తయారు చేస్తోందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి.

**శాంతి చర్చలకు అవకాశం ఉందా?**

యుద్ధ వాతావరణం కనిపిస్తున్నప్పటికీ, ట్రంప్ 'బోర్డ్ ఆఫ్ పీస్' అనే కొత్త అంతర్జాతీయ సంస్థను ప్రకటించడం ఆసక్తికరంగా మారింది. గాజా సమస్యతో పాటు ప్రపంచవ్యాప్తంగా శాంతి స్థాపనకు ఈ సంస్థ కృషి చేస్తుందని ఆయన చెప్పారు. అయితే, ఇరాన్ తన ప్రాక్సీల ద్వారా హోర్ముజ్ జలసంధిలో నౌకలను అడ్డుకోవడం లేదా ప్రతీకార దాడులకు దిగడం వంటివి చేస్తే పరిస్థితి చేజారిపోయే ప్రమాదం ఉంది. ఇజ్రాయెల్ కూడా తమ ఐరన్ డోమ్, అరో సిస్టమ్స్‌తో అప్రమత్తంగా ఉంది. మొత్తానికి ట్రంప్ మాటల్లో బెదిరింపులు ఉన్నప్పటికీ, చర్చలకు కూడా దారులు తెరిచే ఉంచినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

# ట్రంప్ వ్యాఖ్యలు పూర్తిగా అబద్ధం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఇరాన్ ఖండించింది. తన జోక్యం వల్లే ఇరాన్‌లో 800 మందికిపైగా నిరసనకారుల ఉరిశిక్షలు ఆగిపోయాయని ట్రంప్ పేర్కొనడంపై ఇరాన్ న్యాయవ్యవస్థకు చెందిన అగ్ర ప్రాసిక్యూటర్ మొహమ్మద్ మొవాహెది తీవ్రంగా స్పందించారు. ట్రంప్ వ్యాఖ్యలు పూర్తిగా అబద్ధాలని ఆయన స్పష్టం చేశారు.

నిరసనకారులకు సామూహికంగా మరణ శిక్షలు విధించాలనే నిర్ణయమే ఇరాన్ ప్రభుత్వం ఎప్పుడూ తీసుకోలేదని మొవాహెది తెలిపారు. ఎవరికీ ఉరిశిక్షలు విధించలేదని, అరెస్టయిన వారి సంఖ్య కూడా ట్రంప్ చెప్పినంత పెద్దగా లేదన్నారు. ఈ విషయంలో తప్పుడు వార్తలు, తప్పుదారి పట్టించే ప్రకటనలు ప్రచారం చేయొద్దని అంతర్జాతీయ మీడియాను ఆయన కోరారు.

ఇదే అంశంపై ట్రంప్ గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఇరాన్‌లో వందల మంది నిరసనకారులకు విధించబోయే ఉరిశిక్షలను అమెరికా ఒత్తిడి కారణంగా అక్కడి అధికారులు రద్దు చేశారని వ్యాఖ్యానించారు. తాను జోక్యం చేసుకోకపోయి ఉంటే 800 మందికి పైగా ప్రాణాలు కోల్పోయేవని, తీవ్ర చర్యలు తీసుకుంటామని హెచ్చరించడంతో ఇరాన్ పాలకవర్గం వెనక్కి తగ్గిందని ట్రంప్ తెలిపారు. అయితే, ఈ వ్యాఖ్యలను ఇరాన్ ప్రభుత్వం పూర్తిగా ఖండిస్తూ, అవి వాస్తవానికి దూరమని స్పష్టం చేసింది.

# కేరళలో మార్పు అనివార్యం..

గుజరాత్‌లో బీజేపీ విజయం ఒక నగరం నుంచి ప్రారంభమైందని, అదే తరహా విజయం కేరళలోనూ పునరావృతమవుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇటీవల తిరువనంతపురం నగరంపాలక సంస్థ ఎన్నికల్లో బీజేపీ సాధించిన అద్భుత విజయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా తిరువనంతపురంలో నిర్వహించిన ర్యాలీలో ప్రసంగిస్తూ, కేరళలో మార్పు అనివార్యమని ఆయన జోస్యం చెప్పారు. కేరళలో అధికారంలో ఉన్న లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్), కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్)ల అవినీతిని అంతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలు రాష్ట్ర రాజకీయ పరిస్థితులను పూర్తిగా మార్చివేస్తాయని ఆయన అన్నారు. ఇప్పటివరకు కేవలం రెండు కూటములను మాత్రమే చూశారని ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌లను ఉద్దేశించి విమర్శించారు. ఈ రెండు కూటములు రాష్ట్రాన్ని నాశనం చేశాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళ ప్రజలు మూడో ప్రత్యామ్నాయం వైపు చూస్తే అభివృద్ధి, సుపరిపాలన సాధ్యమవుతాయని బీజేపీని ఉద్దేశించి అన్నారు. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌ల జెండాలు మాత్రమే వేరని, వారి అజెండా మాత్రం ఒక్కటేనని ఆయన విమర్శించారు. ప్రజల అభివృద్ధికి తోడ్పడే ప్రభుత్వం ఇప్పుడు అవసరమని, ఆ బాధ్యతను బీజేపీ తీసుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. బీజేపీపై నమ్మకం ఉంచి కేరళ ప్రజలు తమతో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. "శబరిమలలో జరిగిన బంగారం దొంగతనంపై విచారణ జరిగేలా చూడటం ఈ మోదీ హామీ" అని ఆయన వ్యాఖ్యానించారు.

# భారత బ్యాడ్మింటన్ దశ దిశ మార్చిన క్రీడాకారిణి సైనా

- మొదటి పేజీ తరువాయి

ఎంతోమంది భారతీయ యువతలో స్ఫూర్తి నింపిందని, పెద్ద కలలు కనేలా చేసిందని తెలిపారు. మైదానంలో భయం లేకుండా ఎలా పోటీపడాలో నేటి తర్వానికి ఆమె నేర్పించారని అన్నారు. సైనా వదిలి వెళుతున్న ఈ గొప్ప వారసత్వానికి దేశం ఎప్పుడూ రుణపడి ఉంటుందని లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఆమె తన తదుపరి జీవితంలోనూ మరిన్ని విజయాలు సాధించాలని, భవిష్యత్తు సాఫీగా సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు నారా లోకేశ్ తన సందేశంలో వెల్లడించారు.

# నా పరిస్థితే ఇలా ఉంటే కార్యకర్తల గతేంటి?

టీడీపీ సీనియర్ నేత, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మరోసారి తనదైన శైలిలో వార్తల్లో నిలిచారు. ఈసారి ఏకంగా సొంత పార్టీకి చెందిన హోం మంత్రి వంగలపూడి అనితపైనే ఆయన బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేశారు. తన గన్ లైసెన్సును రెన్యూవల్ చేయడం లేదంటూ మంత్రి తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు లేఖలు రాసినా హోం మంత్రి పట్టించుకోవడం లేదని, ఇది తనను, స్థానిక ఎమ్మెల్యేను అవమానించడమేనని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. "నాకు ఈ రోజు గన్‌మెన్లు లేరు. హోం మంత్రికి ఎన్నిసార్లు లెటర్లు రాసినా పట్టించుకోలేదు. మీరు నన్ను, ఎమ్మెల్యేను అవమానిస్తున్నారు. మాకు కూడా బాధలు ఉంటాయి. అనితమ్మా.. ఇది నా తప్పో, నీ తప్పో, పోలీసుల తప్పో తెలియదు కానీ, ఇది ఎమ్మెల్యేకు జరిగిన అవమానం" అని వ్యాఖ్యానించారు. గన్ లైసెన్సులు కూడా రెన్యూవల్ చేసుకోలేని దుస్థితిలో ఉన్నామని జేసీ ఆవేదన వ్యక్తం చేశారు. "నా పరిస్థితే ఇలా ఉంటే ఇక పార్టీ కార్యకర్తల పరిస్థితి ఏమిటి?" అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ కోసం ఎంతో కష్టపడ్డామని, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక కనీసం తమ వినతులను కూడా పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు.

# మేడారం జాతరపై కేంద్రం ఫోకస్..

- మొదటి పేజీ తరువాయి

కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మేడారం చుట్టుపక్కల ఉన్న ములుగు, లక్నవరం, మేడారం, తాడ్వాయి, దామరవాయి, మల్లూరు, బొగత జలపాతం వంటి ప్రాంతాల్లో పర్యాటకాన్ని ప్రోత్సహించడం కోసం 'గిరిజన సర్క్యూట్ పేరిట' గతంలో రూ.80 కోట్లతో ఆయా ప్రాంతాల్లో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడమే కాకుండా పలు అభివృద్ధి పనులను కూడా చేపట్టింది. యునెస్కో గుర్తింపు లభించిన రామప్ప దేవాలయ అభివృద్ధి కోసం రూ.140 కోట్లు ఖర్చుచేస్తోంది. అమ్మవా ర్లకు బంగారం (బెల్లం) సమర్పించి మొక్కులు తీర్చుకోవడానికి రాష్ట్రం నలుమూలల నుంచి, చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల సౌక ర్యార్థం జాతర జరిగే నాలుగు రోజుల పాటు, దక్షిణ మధ్య రైల్వే శాఖ 30 ప్రత్యేక రైళ్లను కూడా నడుపుతోంది.

# అమెరికా టారిఫ్‌లపై కనీసం నోరెత్తరు

- మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఫ్యాక్టరీ యాజమానితో మాట్లాడాడు. వ్యాపారం ఎలా సాగుతుంది.. అమెరికా సుంకాలు ఏ మేర ప్రభావం చూపుతున్నాయని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ యాజమాని మాట్లాడుతూ.. వస్త్ర పరిశ్రమ శ్రమతో కూడుకున్నదని.. దేశంలో వ్యవసాయం తర్వాత రెండవ అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తుందని అన్నారు. గతంలో అమెరికా నుంచి పెద్ద ఎత్తున ఆర్డర్లు ఉండేవని, 50 శాతం సుంకాల తర్వాత ఆర్డర్లు లేక వ్యాపారం డీలా పడిపోయిందని.. సుంకాలు ఇంకా పెరిగితే పరిశ్రమలు మూతపడిపోతాయని రాహుల్ గాంధీతో చెప్పాడు. ఈ మేరకు వస్త్ర పరిశ్రమను సందర్శించిన వీడియోను రాహుల్ గాంధీ శనివారం (జనవరి 23) సోషల్ మీడియాలో పోస్ట్ చేసి కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీని లక్ష్యంగా విమర్శలు గుప్పించారు.

"అమెరికా 50 శాతం సుంకాలు, యూరప్‌లో ధరలు తగ్గడం, బంగ్లాదేశ్, చైనా నుండి తీవ్రమైన పోటీ కారణంగా భారత వస్త్ర పరిశ్రమ.. వస్త్ర ఎగుమతిదారులు తీవ్రంగా దెబ్బ తింటున్నారు. ఇది ఉద్యోగాలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతోంది. -పరిశ్రమలు మూతపడుతున్నాయి. మొత్తం వస్త్ర రంగంలో గందరగోళం ఉంది. భారత వ్యాపారాలు, భారతీయ కార్మికులకు ప్రాధాన్యతనిచ్చే అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని భారతదేశం పొందడం అత్యవసరం" అని రాహుల్ పేర్కొన్నాడు. కేంద్రం సుంకాల సమస్యను పరిష్కరించకపోవడంతో వస్త్ర వ్యాపారులు తీవ్రంగా దెబ్బ తింటున్నారని.. 4.5 కోట్లకు పైగా ఉద్యోగాలు, లక్షలాది వ్యాపారాలు ప్రమాదంలో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీ అమెరికా సుంకాలపై నోరు మెదపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ ఇకనైనా ఈ విషయంపై దృష్టి పెట్టాలని సూచించారు.

# జగన్ ఫొటోను తీసేయడం తప్ప కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేదు

- మొదటి పేజీ తరువాయి

సమగ్ర భూ సర్వేనే ఇప్పుడు చంద్రబాబు అనుసరిస్తున్నారని అన్నారు. తాడేపల్లిలో మీడియాతో మాట్లాడిన పేర్ని నాని.. జగన్ హయాంలో ఇచ్చిన పాస్‌బుక్‌లపై మంత్రి అనగాని పచ్చి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సర్వే చేసి ఒక్క కొత్త పాస్‌బుక్ అయినా ఇచ్చిందా అని ప్రశ్నించారు. జగన్ హయాంలో ఇచ్చిన పాస్‌బుక్‌లను తీసుకుని, కేవలం అందులో ఉన్న జగన్ ఫొటోను తీసేయడమే తప్ప ప్రభుత్వం చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. రెవెన్యూ మంత్రికి రెవెన్యూ వ్యవస్థపై కనీస అవగాహన ఉందా అని నిలదీశారు. 1995లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి రైతుల ఇబ్బందులపై ఎప్పుడైనా ఆలోచన చేశారా అని ప్రశ్నించారు. తక్కెళ్లపల్లిలో కూటమి ప్రభుత్వం ప్రారంభించిన సర్వే ఎందుకు ముందుకు సాగడం లేదని నిలదీశారు. జగన్ చేపట్టిన సమగ్ర భూ సర్వేలో ఎలాంటి లోపాలు లేవని, ఆ సర్వేనే ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఫాలో అవుతోందని అన్నారు. జగన్ హయాంలో ఆరు వేల గ్రామాల్లో సమగ్ర భూ సర్వే పూర్తయిందని గుర్తు చేశారు. ఆ సర్వేకు ఉపయోగించిన పరికరాలే ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం వినియోగిస్తోందని తెలిపారు. సర్వే ఆఫ్ ఇండియా, రెవెన్యూ శాఖ కలిసి ఏపీలో ఆధునిక సాంకేతికతతో భూ సమగ్ర సర్వే నిర్వహించిందన్నారు. డ్రోన్ ప్లే డేటా, ఓఆర్ఐ కాపీలు, శాటిలైట్ లింక్ వంటి అత్యాధునిక సాంకేతికతతో జగన్ ప్రభుత్వం చేపట్టిన భూ సర్వే ప్రపంచంలోనే అద్భుతమైనదని పేర్ని నాని స్పష్టం చేశారు.

# ఇసుక మార్గం ఇష్టారాజ్యం...! అధికారుల ఆదేశాలు బేఖాతర్



**సీతానగరం, పెన్ పవర్, జనవరి 23:**ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి, పరిమితికి మించి ఇసుకను తరలింపు తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలోని రఘుదేవపురం సింగవరం ఇసుక ర్యాంపు నుండి పరిమితికి మించి ఇసుక తరలిస్తే చర్యలే అని అధికారులు చెబుతున్నప్పటికీ వాటిని పెడచెవిన పెడుతూ ఇసుకాసురులు ఇష్టారాజ్యంగా ఓవర్ లోడ్ తో ఇసుకను తరలించడంతో ప్రయాణికులు వాహనదారులు కళ్ళల్లో ఇసుక పడడంతో వాహనదారుల వాపోతున్నారు.ఓవర్లో డ్తో వెళ్తున్న ఇసుక వాహనాలను అధికా రులు అడ్డుకోలేకపోతున్నారు. ఓవర్‌లోడ్ వాహనాల వల్ల రోడ్లు తీవ్రంగా దెబ్బతిని రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని కోట్లాది రూపాయల విలువైన ఆర్‌అండ్‌బీ రోడ్లు దెబ్బతింటున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఓవర్‌లోడ్ ఇసుక వాహనాలను నియం త్రించాలని తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేయాలని మండల ప్రజలు వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

### నారా లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలి



- నారా లోకేష్ 43వ జన్మదినం సందర్భంగా చింతూరులో రక్తదాన శిబిరం
- టీడీపీ మండల అధ్యక్షులు జమాల్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం

**చింతూరు, పెన్ పవర్ జనవరి 23:**యువగళం అధినేత, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 43వ జన్మదినం సందర్భంగా రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ సూచనలతో, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు చింతూరులో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తల సమక్షంలో భారీ కేక్‌ను కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ పండుగ వాతావరణంలో నారా లోకేష్ జన్మదినాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలి అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద టీడీపీ మండల అధ్యక్షులు జమాల్ ఖాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో యువకులు ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛందంగా 20 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ, నేటి కాలంలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని, అత్యవసర సమయాల్లో రక్తం కొరత వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో రక్తహీనత, తలసేమియా వంటి సమస్యలతో బాధపడే వారికి రక్తదానం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఒకరు చేసిన రక్తదానం మరొకరి ప్రాణాలను కాపాడుతుందని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.

ఆసుపత్రి సూపరిండెంట్ కోటిరెడ్డి మాట్లాడుతూ, రక్తదానం వంటి మానవతా కార్యక్రమాలు అమూల్యమైనవని, ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టిన జమాల్ ఖాన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఆసుపత్రిలో మార్చురీ సేవలు, పంచనామా భవనం, రోగులకు దుప్పట్లు, తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.1,50,000తో బోరు ఏర్పాటు వంటి సేవలను కొనియాడారు. బీజేపీ మండల అధ్యక్షులు బట్ట లక్ష్మణరావు మాట్లాడుతూ, జమాల్ ఖాన్ ఏజెన్సీ ప్రాంతంలో అనేక ప్రజాసేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వరదలు, అగ్ని ప్రమాదాలు వంటి విపత్తుల సమయంలో కూడా ప్రజలకు అండగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మాజీ మండల అధ్యక్షులు ఓబులనేని రామారావు చౌదరి, ఎండి జహంగీర్, ఆకోజు నూకచారి, సొసైటీ చైర్మన్ చిట్టిబాబు, డైరెక్టర్ చంద్రయ్య, తుర్రం ముత్తయ్య, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఓ. నరసింహారావు, నాగమంగ వేణి, మార్కెట్ కమిటీ సభ్యుడు పసుపులేటి సాల్మన్ రాజు, బొక్కిలి రాంబాబు, బీజేపీ ఎస్టీ మోర్చా మాజీ కార్యదర్శి సుప్రజతో పాటు వైద్యులు డాక్టర్ భరద్వాజ్, డాక్టర్ స్పందన, శివకుమార్, ల్యాబ్ టెక్నీషియన్లు శేఖర్, కార్తీక్, హెల్త్ నర్స్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## కల్లేరు జంక్షన్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు వదిలివేసిన నవజాత శిశువు

### చింతూరు పోలీసుల కేసు నమోదు, ఏరియా ఆసుపత్రికి తరలింపు






**చింతూరు, పెన్ పవర్ జనవరి 23 :**చింతూరు మండలం కల్లేరు ఒడిశా సరిహద్దు జంక్షన్ సమీపంలో ఉన్న భోజన హోటళ్ల వెనుక గల ఖాళీ ప్రదేశంలో పొదల చాటున గుర్తుతెలియని వ్యక్తులు అప్పుడే పుట్టిన నవజాత మగ శిశువును వదిలివెళ్లిన ఘటన శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో వెలుగుచూసింది. సమీపంలోని హోటల్ యజమాని అటుగా వెళ్తుండగా శిశువు ఏడుపు వినిపించడంతో చుట్టుపక్కల పరిశీలించగా, పొదల్లో నవజాత శిశువు కనిపించాడు. వెంటనే ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ ఘటనపై చింతూరు ప్రాజెక్టు సిడిపిఓ ఫిర్యాదు మేరకు చింతూరు పోలీసులు కేసు నమోదు చేసి, శిశువును వైద్య చికిత్స నిమిత్తం చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం శిశువుకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఘటన విషయం తెలుసుకున్న చింతూరు సబ్ డివిజన్ ఎస్డిపిఓ బీ. హేమంత్ ఐపీఎస్, చింతూరు ఎస్సై రమేష్ తో కలిసి కల్లేరులో శిశువు లభ్యమైన ప్రాంతాన్ని సందర్శించి, స్థానికులను విచారించారు.

ఈ ఘటనకు సంబంధించి నవజాత శిశువు తల్లిదండ్రులు లేదా వారి ఆచూకీ తెలిసిన వారు ఎవరికైనా సమాచారం ఉంటే వెంటనే చింతూరు పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని పోలీసులు కోరుతున్నారు.

# పడకేసిన ఫైబర్ నెట్




-కార్యాలయాల్లో అందని సేవలు

**ఏలూరు జనవరి 23 పెన్ పవర్:** ఏలూరు జిల్లాలో ఏపీ ఫైబర్ నెట్ సేవలు నామమాత్రంగా మారాయి. గత వైకాపా ప్రభుత్వ నిర్వాకంతో ఈ వ్యవస్థ గాడి తప్పడంతో కార్యాలయాల్లో సేవలు అందక అవస్థలు తప్పడం లేదు.

2017లో టిడిపి ప్రభుత్వం ఏపీ ఫైబర్ నెట్ కు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రజలకు ఈ సేవలు అందించింది. రూ. 149కే బేసిక్ ప్లాన్ అందుబాటులోకి తేవడంతో చాలామంది ఆసక్తి కనబరిచారు. తదనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా ఏలూరు దెందులూరు ఉంగుటూరు తదితర నియోజకవర్గాల్లో 200 వరకు గ్రామ సచివాలయాలను ఫైబర్ నెట్ పరిధిలోకి తీసుకువచ్చినా, తదనంతరం ఈ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది. రూ.149 నుండి ఏకంగా రూ.350కి పెంచింది. అనంతరం దాని నిర్వహణను గాలికి వదిలేయడంతో సచివాలయాలు ప్రభుత్వ పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలకు సేవలందలేదు. వాటిలో ఏర్పాటు చేసిన బాక్స్ లన్ని ఎక్కడికి అక్కడ మరమ్మతులకు గురి కావడంతో నెట్వర్క్ పూర్తిగా పడిపోయింది. అనంతరం విజయవాడలో ఏర్పాటు చేసిన మరమ్మత్తుల కేంద్రాన్ని సైతం తొలగించడంతో వినియోగదారులకు సేవలందించే పరిస్థితి లేకుండా పోయింది.

ప్రత్యామ్నాయం వైపు దృష్టి :

ఫైబర్ నెట్ సేవలు దాదాపుగా నిలిచిపోవడంతో వినియోగదారులు ఇతర నెట్వర్క్ లకు మారేందుకు ఆసక్తి చూపుచున్నారు. గత రెండేళ్లుగా ఇంటర్నెట్ సేవలు పూర్తిగా నిలిచిపోవడంతో సిబ్బంది పడరాని పాట్లు పడుతున్నారు. చేసేదేమీ లేక తమ చరవానుల్లో వైఫై ఆన్ చేసి కంప్యూటర్లను వాడుకోవాల్సిన దుర్భర పరిస్థితి ఎదురవుతోందని డిజిటల్ అసిస్టెంట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్నిచోట్ల పంచాయతీ నిధులను వెచ్చించి ప్రైవేటు సంస్థల ద్వారా ఇంటర్నెట్ కనెక్షన్లు ఏర్పాటు చేసుకుని కాలం వెళ్లదీస్తున్నారు. ఏపీ ఫైబర్ నెట్ సమస్యలపై కూటమి ప్రభుత్వమైన స్పందించి గాడిని పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## వీరంపాలెం లోని శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠంలో వసంత పంచమి వేడుకలు.





సుదూర ప్రాంతాల నుంచి సైతం భక్తులు వేలాదిగా అక్షరాభ్యాసలు.

**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జనవరి 23.** తాడేపల్లిగూడెం మండలం వీరంపాలెం లోని శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠంలో వసంత పంచమి వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు సుదూర ప్రాంతాల నుంచి సైతం భక్తులు వేలాదిగా అక్షరాభ్యాస కార్యక్రమాలకు తరలివచ్చారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తూ ఆనందంతో పరవశించారు. ఈ సందర్భంగా పీఠం నిర్వాహకులు బ్రహ్మశ్రీ గరిమెళ్ళ వెంకటరమణ శాస్త్రి మాట్లాడుతూ సుమారు 500 కు పైగా అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించామని అమ్మవారి మీద విశేషమైన నమ్మకంతో విచ్చేసే భక్తులకు అమ్మ అనుగ్రహంతో కచ్చితంగా శుభమే చేకూరుతుందని అన్నారు. ఈ ప్రాంగణంలో అక్షరాభ్యాసం చేయించుకున్న ఎంతోమంది ప్రస్తుతం చాలా ఉన్నత స్థానాల్లో ఉన్నారని వారందరూ ఆలయానికి విచ్చేసినప్పుడు నా అక్షరాభ్యాసం ఇక్కడే జరిగింది. అని చెబుతుంటే విని ఆనందానికి లోనవుతానని అన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు మంచి నీరు మజ్జిగ అన్న ప్రసాద వితరణ చేశారు. తాడేపల్లిగూడెం రూరల్ పోలీస్ స్టేషన్ నుండి పోలీసులు బందోబస్తు చేశారు. విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పీఠం ప్రతినిధులు శశి కుమార్ శర్మ సందీప్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. సుమారు రెండు వందల మంది వాలంటీర్లు భక్తులకు సేవలు అందించారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
పరతులు వర్తిస్తాయి

## సంస్థాగతంగా వైసీపీ పార్టీ పునర్నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారిస్తాం



వైసీపీ రూరల్ నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం లో వేణు

**పెన్ పవర్, జనవరి 23**తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి రూరల్ నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం నియోజకవర్గం కోఆర్డినేటర్ , జిల్లా పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అధ్యక్షతన స్థానిక బొమ్మూరు పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతితులుగా రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా , రాజమండ్రి పార్లమెంటు ఇంచార్జ్ గూడూరు శ్రీనివాస్ జిల్లా పరిశీలకులు తిప్పల గురుమూర్తి రెడ్డి మాజీ డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా చెల్లుబోయిన వేణు మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేయడానికి సంస్థాగతంగా పార్టీ పునర్నిర్మాణంపై ప్రత్యేక ద్రుష్టి సారించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు తమ వంతుగా పార్టీ కోసం సమయం కేటాయించాల్సిన సందర్భం వచ్చిందని పార్టీ పదవుల్లో ప్రతి ఒక్కరికి సముచితస్థానం కల్పిస్తామని ప్రతి వర్గానికి, కులానికి స్థానం కల్పిస్తామన్నారు. జగన్మోహన్ రెడ్డి లక్ష్యం ప్రతిష్టమైన పార్టీగా వైఎస్సార్సీపీని బలోపేతం చేయాలన్న సూచనతో అడుగులు వేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వానికి బీటలు వచ్చాయని రానున్నది జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావడమే లక్ష్యంగా మనందరం ముందుకు సాగాలన్నారు. రాష్ట్ర యువజన నాయకుడు జక్కంపూడి రాజా మాట్లాడుతూ యువత రాజకీయాల్లో వచ్చి విప్లవాత్మక మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు . పార్టీ సంస్థాగతంగా బలోపేతం చేయడానికి తామందరం శ్రమించి పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయాలని 2029 ఎన్నికల లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ప్రతి ఒక్కరూ తమవంతుగా గత ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లి అవగాహన కల్పించాలన్నారు . కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం హామీల అమల్లో వైఫల్యం చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు గొందేసి శ్రీనివాసరెడ్డి, నక్కరాజబాబు,గిరజాల బాబు,నక్క నగేష్,పార్టీ నాయకులు యాదాల స్టాలిన్,వెలుగుబంటి అచ్యుతరామ్, అంగాడ సత్యప్రియ,చికిరుమిల్లి చిన్నా,రాజమౌళి,తాటికొండ విష్ణు,పరిమిదుర్గారావు,పిన్నమరెడ్డి సూర్య చంద్రం,చెరుకూరి సత్తిబాబు,ఆచంట కళ్యాణ్,విప్పర్తి ఫణికుమార్,బొప్పన సుబ్బారావు,అత్తిలి భీమశంకరం,ఏనుముల త్యాగరాజు, పెయ్యాల రాజేష్,ముద్దాల అను,ముత్యాలపోసికుమార్,చానా,శిరసపల్లి శంకర్,బిల్డర్ చిన్నా,బొమ్మ్మ శ్రీను,రూంకాని రవి,పుచ్చా గోవింద్ రెడ్డి,గొర్రెలరమణ,ప్రతాప్,పెద్దకాపు,ఉత్తేజ్,దాకే శ్రీను,పరిమళ నాని,కోల్లి వెంకటరత్నం,పెనుమాక సునీల్,మద్ద దుర్గారావు,ఓంటేడ్డు కృష్ణ,గోలి దేవా,రేలంగి సత్యనారాయణ,షటర్ భాషా,హమీద్ భాషా,చోల్లంగి సత్యగిరి,దాసరి ధర్మ,,సంగీత వెంకటేశ్వరరావు,కట్టా జామిందర్,ఈలి గోపాలం,మార్గాని బలరామ్,గారపాటి బుజ్జిబాబు,బోడపాటి సత్తిబాబు,గంగారావు,బుడ్డిగ పండు,చింతపర్తి చిట్టిబాబు,మీగడ గంగాధర్, ఎం వి విసత్యనా రాయణ,దారపు రామకృష్ణ రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

# శ్రీదేవి మహంకాళమ్మతల్లి 46వ వార్షిక జాతర మహోత్సవాల భాగంగా భారీ అన్నదానం.





✸ సుమారు 25000 మంది అన్నదానంస్వీకరించిన భక్తులు.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 23.** శ్రీదేవి మహంకాళమ్మతల్లి 46వ వార్షిక జాతర మహోత్సవాలులో భాగంగా శుక్రవారం ఉదయం నూతన ప్రతిరూప ఆలయం వద్ద భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభిచిన శ్రీదేవి మహంకాళమ్మ తల్లి ఆలయ వ్యవస్థాపకులు యెగ్గిన నాగబాబు, తాడేపల్లిగూడెం మాజీ ఎమ్మెల్యే పసల కనకసుందరరావు, జనసేన నాయకులు పాలూరి వెంకటేశ్వరావు, గొర్రెల శ్రీధర్, అన్నదానం ప్రారంభించరు. ఉదయం 11 నుండి మద్యాహ్నం 4 వరకు సుమారు 25000 మంది భక్తులకు అమ్మవారి తీర్ధ ప్రసాదాలు పంపిణీ చేసారు. శుక్రవారం వసంత పంచమి రోజు కాబట్టి ఉదయం నుండిభారీ ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకుని అనంతరం అన్నదానం స్వీకరించారు. పసల చంటి తదితర పుర ప్రముఖులు,నవోదయ ఫ్రెండ్స్ యూనియని సభ్యులు వేలాదిమంది భక్తుల పాల్గొన్నారు.

## నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భముగా అనాథ శరణాలములో బాక్స్, బుక్స్, స్వీట్స్ ఫ్రూట్స్ పంపిణీ.

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 23.** ఐటీ శాఖ మాత్యులు శ్రీ నారా లోకేష్ గారికి పుట్టిన రోజు సందర్భముగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ
ఫుడ్ ఫ్యాక్ట్స్ వారి అనాథ శరణాలములో తెలుగుదేశం పార్టీ మరియు తెలుగు యువత నారా లోకేష్ టీమ్ పసల కొండ, ధర్మేంద్ర, రామ్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఎన్ డి ఏ కూటమి నాయకులు బిజెపి పార్టీ నుండి నరిసే సోమేశ్వరరావు జనసేన నాయకులు వర్తన పల్లి కాశీ , పుల్ల బాబీ, తెలుగు దేశం నాయకులు వాడపల్లి సుబ్బరాజు, కిలపర్తి వెంకట్రావు, రాచర్ల గిరి అక్కడ ఉన్న అనాథ పిల్లలకు బాక్స్, బుక్స్, స్వీట్స్ ఫ్రూట్స్ పంచడం జరిగింది

## లోకేష్ పుట్టినరోజు వేడుకగా మహిళలకు బట్టలు పంపిణీ.





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 23.** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రివర్యులు నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా తాడేపల్లిగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఉపాధ్యక్షులు నీలపాల దినేష్ యాదవ్ అధ్యక్షతన
స్థానిక 10వ వార్డులో కొలువైన శ్రీశ్రీశ్రీ బలుసులమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో నారా లోకేష్ పేరు మీద ప్రత్యేక పూజలు చేసి గుడి వద్ద, యువ నాయకులు బొలిశెట్టి రాజేష్ తోట రాజా చేతుల మీదుగా పేదవారికి చీరల పంపిణీ చేశారు. తరువాత కార్యక్రమం స్థానిక తణుకు రోడ్ బస్ స్టాండ్ వద్ద యువ నాయకులు బొలిశెట్టి రాజేష్ తోట రాజా చేతుల మీదుగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమనకు నీలపాల దినేష్ యాదవ్ ఎంపీపీ కట్టుబోయిన వెంకటలక్ష్మి ప్రసాద్, నీలం సురేష్ ప్రత్తిపాడు పండు, చాపల రమేష్, కిలాపర్తి వెంకట్రావు, కాళ్ళ గోపి కృష్ణ, మద్నాల మను కుమార్,మత్యాల పండు, దాట్ల జగనథరాజు, నడపన అచ్యుత్, మట్ట రామకృష్ణ, నీలం అయ్యప్ప, సూరపు శ్రీను, ధారపు రెడ్డి శ్రీను, ఎన్డీఏ కూటమి సభ్యులు పాల్గొన్నారు...

## మత్తు పదార్థాలపై విద్యాసంస్థల్లో అవగాహన.. ఎస్సై డి. రామ్ కూమార్




**సీతానగరం, పెన్ పవర్, జనవరి 23:** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సీతానగరం ఎస్సై డి. రామ్ కూమార్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు నార్త్ జోన్ డిఎస్పి కోరుకొండసర్కిల్ ఇన్స్పెక్టర్ యొక్క ఆధ్వర్యంలో మండలంలోని చిన్న కొండెపూడి గవర్నమెంట్హై స్కూల్లోవిద్యార్థులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాదక ద్రవ్యాల వినియోగం వల్ల, వాటి దుష్ప్రభావాలు పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం యువత ఎదుగుదలకు గొడ్డలి పెట్టి లాంటిదని తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి, ఎవరైనా విక్రయించిన, రవాణా చేసిన సమాచారం తెలియజేయాలని తెలిపారు.యువతీ యువకులు మత్తు పదార్థాల బారిన పడకుండా తమ ఆరోగ్యాలు కాపాడుకోవాలని, మత్తు పదార్థాలు సేవించడం చట్టరీత్యా నేరమనిమాదకద్రవ్యాలకు యువత బానిసయితే జరిగే నష్టాలు, దాని వల్ల దేశానికి జరిగే నష్టం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, శక్తి టీం తదితరులు పాల్గొన్నారు.

## తేనెటీగల పెంపకం ప్రాధాన్యత, పరాగ సంపర్కంలో తేనెటీగల కీలక పాత్ర - ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. మోహనరావు.

విజయరాయి కీటకములు పరిశోధన స్థాన క్షేత్ర సందర్శనకు వెళ్లిన తేనే టీగల శిక్షణ దారులు.





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 23.**
శాస్త్రీయ తేనెటీగల పెంపకం శిక్షణలో భాగంగా రైతులకు క్షేత్ర సందర్శన కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శాస్త్రీయ తేనెటీగల పెంపకం శిక్షణ కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజున శిక్షణ పొందుతున్న రైతులను అఖిల భారత సమన్వయ తేనెటీగలు మరియు పరాగ సంపర్కము జరుపు కీటకములు పరిశోధన స్థానం, విజయరాయి కు క్షేత్ర సందర్శనకు తీసుకువెళ్లారు.
ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. మోహనరావు, రైతులకు తేనెటీగల పెంపకం ప్రాధాన్యత, పరాగ సంపర్కంలో తేనెటీగల కీలక పాత్ర, ఆధునిక పెంపకం విధానాలు, తేనె ఉత్పత్తి పెంపు మార్గాలు మరియు పంటల దిగుబడి పెంపులో తేనెటీగల ఉపయోగాన్ని వివరంగా వివరించారు. అలాగే తేనెటీగల వివిధ జాతులు, కాలనీ నిర్వహణ, రాణి తేనెటీగ ప్రాముఖ్యత, వ్యాధులుతెగుళ్ల నియంత్రణ, ఆధునిక పరికరాల వినియోగం వంటి అంశాలపై రైతులకు ప్రాయోగిక అవగాహన కల్పించారు.
పరిశోధన కేంద్రంలో జరుగుతున్న శాస్త్రీయ ప్రయోగాలు మరియు సాంకేతిక ఆవిష్కరణలను రైతులు ప్రత్యక్షంగా పరిశీలించారు.
క్షేత్ర సందర్శన ద్వారా రైతులకు శాస్త్రీయ తేనెటీగల పెంపకం ద్వారా అదనపు ఆదాయం సాధించే అవకాశాలపై స్పష్టమైన అవగాహన ఏర్పడిందని డా. పి. విజయలక్ష్మి, సీనియర్ సైంటిస్ట్ & హెడ్, కేవికే, తెలిపారు.
ఈ కార్యక్రమంలో డా. కే. అర్చన, శాస్త్రవేత్త (విస్తరణ), శిక్షణ పొందుతున్న రైతులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికల ఉన్నత హైస్కూల్ లో నేతాజీ జయంతి వేడుకలు.





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 23.** త్యాగాన్ని బలంగాను ధైర్యాన్ని స్వేచ్ఛగాను మార్చిన నాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆయన జయంతి సందర్భంగా స్మరించుకుంటూ ఘన నివాళులర్పించుకుందాం అని పేరచర్ల ఫౌండేషన్ చైర్మన్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు అన్నారు.
స్థానిక బాలకోన్నత పాఠశాల లో తాడేపల్లిగూడెం డైమండ్స్ లయన్స్ క్లబ్ డైరెక్టర్ లయన్ ఇంద్రవాణి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి డైమండ్స్ లయన్స్ సహకారం తో జాతీయ గీతాలు ఆలపించారు. నేతాజీ చిత్ర పారం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
వక్తలు మాట్లాడుతూ
ఆజాద్ హింద్ పౌండ్ సృష్టి చి భారత్ దేశం పరిరక్షణ కి అనుక్షణం పాటుపడి జీవితాన్ని అర్పించిన త్యాగధనుడు నేతాజీ చరిత్ర ను భావితరాల కు అందిస్తామన్నారు.
ఈకార్యక్రమం లో కె. రామకృష్ణ, సుబ్బలక్ష్మి, కె. శశికళ, కి.రత్నకుమారి, కృష్ణశీరాజు, మాధవి, కారుణ్య, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్లో ఇండియన్ స్కూల్లో వసంత పంచమి వేడుకలో విద్యార్థులచే సరస్వతి పూజలు





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 23.** విద్యలకు మూల దేవత మేధా సరస్వతి దేవి అని ఆంగ్లో ఇండియన్ స్కూల్ చైర్మన్ కొడాలి రమేష్ అన్నారు. వసంత పంచమి, మెదస్సుకు ప్రతిరూపం సరస్వతి అమ్మవారని, విద్యతోపాటు, బుద్ధి, జ్ఞానం, ఆనందం, శక్తిని ప్రసాధించేది ఈ అమ్మ వారేనన్నారు. చీకటి అనే అజ్ఞానాన్ని తొలగించి జ్ఞాన సంబంధ వెలుగును ప్రసాధించేది ఈ చదువుల తల్లేనని తెలిపారు. అమ్మవారి కరుణా కటాక్షం, అనుగ్రహం కలిగితే జ్ఞానవంతులుగాను, మేధావులుగాను రాణిస్తారని చెప్పారు. స్కూల్ విద్యార్థుల చే సరస్వతి దేవి పూజలు నిర్వహించారు...ముందుగా సరస్వతి దేవి, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## వీధి వ్యాపారుల సాధికారతకు పీఎం స్వనిధి 2.0 రుణాల పంపిణీ

✸ అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 23:** వీధి వ్యాపారుల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్ అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాల్ నందు పీఎం స్వనిధి 2.0 కొత్త రుణాల చెక్కులు, నూతన క్రెడిట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్ సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మెప్మా జిల్లా ప్రాజెక్ట్ డైరక్టర్ టి.కనకరాజు, ఎస్బిఐ బ్యాంకు చీఫ్ మేనేజర్ రవికుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ, రుణదారులు బ్యాంకుల రుణం పొందడం ద్వారా వడ్డీ వ్యాపారులపై ఆధారపడకుండా, ప్రభుత్వ రాయితీలను పొందే వచ్చునన్నారు. వీధి విక్రయదారులు చిరు వ్యాపారులకు పీఎం స్వనిధి 2.0 మొదటి విడతలో రూ.15 వేలు., రెండవ విడతలో రూ.25 వేలు., మూడవ విడతలో రూ.50 వేల వరకు రుణాలు అందనున్నట్లు వివరించారు. ఈ సాయంతో కూరగాయలు, పండ్లు, పచ్చళ్లు, టిఫిన్స్, పాల వ్యాపారం, బొమ్మలు, వంటి వ్యాపారాలు ప్రారంభించి వ్యాపార రంగంలో రాణించాలని ఆకాంక్షించారు. వ్యాపార రంగంలో ఒక్కసారి పెట్టే పెట్టుబడి.. కుటుంబానికి రోజువారీ ఆదాయాన్ని సంపాదించి పెడుతుందన్నారు. వీధి వ్యాపారులు తమ వ్యాపారాన్ని విస్తరించుకోవడానికి పరిమితమైన క్రెడిట్ కార్డులను ప్రభుత్వం అందిస్తోందని అదనపు కమిషనర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రజలకు అందిస్తోందని వాటిని సద్వినియోగపరచుకోవల. సిందిగా సూచించారు. జిల్లా ప్రాజెక్ట్ డైరక్టర్ కనకరాజు మాట్లాడుతూ, కరోనా సంక్షోభం వల్ల జీవనోపాధిని కోల్పోయిన వీధి వ్యాపారులకు మద్దతు ఇవ్వడానికి 2020 జూన్ లో 'పీఎం స్వనిధి' పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని తెలిపారు. పీఎం స్వనిధి 1.0 పథకం గత సెప్టెంబర్ వరకు నగరంలో మొత్తం 12,216 మంది వీధి వ్యాపారస్తులకు రూ. 46 కోట్ల రుణాలు ఇచ్చినట్లు వెల్లడించారు. గత సెప్టెంబర్ నుండి ఇప్పటివరకు పీఎం స్వనిధి 2.0 పథకం కింద 2,314 మందికి రూ. 5.39 కోట్ల రుణాలు అందజేసినట్లు వివరించారు. ఈ రుణాలను వీధి విక్రయదారులు సద్వినియోగపరచుకుని వ్యాపారాలలో రాణించాలని ఆకాంక్షించారు. ఎస్బిఐ బ్యాంకు చీఫ్ మేనేజర్ (క్రెడిట్, ఎన్.పి.ఎ) రవికుమార్ మాట్లాడుతూ, వీధి వ్యాపారుల వ్యాపారాభివృద్ధి కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా, ప్రభుత్వం రూ. 10 వేల వరకు రుణ పరిమితి కలిగిన క్రెడిట్ కార్డులను అందిస్తోందన్నారు. మొదటి రెండు విడతల రుణాలను ఎవరైతే సక్రమంగా చెల్లిస్తారో వారికి ఈ కార్డులను అందజేయనున్నట్లు వెల్లడించారు. అనంతరం పలువురికి పీఎం స్వనిధి 2.0 రుణాల చెక్కులు, నూతన క్రెడిట్ కార్డులను అందజేయడంతో పాటు రుణాలు తీసుకుని వీధి వ్యాపారాలలో రాణిస్తున్న పలువురును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీఎంఎం రామలక్ష్మి, టెక్నికల్ ఎక్స్ పర్ట్స్ ఎం.ఫణికుమార్, శ్రీదేవి, టీఎంసీ సాయికుమార్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, ఇతర మెప్మా సిబ్బంది, వీధి వ్యాపారులు పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్ర బోస్ కు నివాళులు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 23:** ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు, ఆజాద్ అజాద్ హింద్ పౌజ్ సేన వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతిని పురస్కరించుకొని స్థానిక గోదావరి బండ్ శ్రద్ధనంద్ ఘాట్ నందు నేతాజీ విగ్రహానికి పూల మాలలు వేసి శర్ధాంజలి ఘటించారు. మద్దురి అన్నపూర్ణయ్య సేవా సమితి ఆధ్వర్యంలో సమితి కార్యదర్శి బెజవాడ రంగారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు బాలేపల్లి మురళీధర్ విచ్చేశారు. సమితి సభ్యులు కోడూరి సుబ్రాహ్మణ్యం తాడి సూరిబాబు, జాన్సన్స్, కిల్లడ రామకృష్ణ, సత్యనారాయణ, రుక్కు, ఆకుల సాయి, సదనం టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వక్తలు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సమరం లో త్యాగం చేసిన మహానుభావులలో బోసు అగ్ర గన్యుడని, అతివాది గా పేరు పడిన బోసు అజాద్ హింద్ పౌజ్ ను స్థాపించి బ్రిటీష్ వారి తో పోరాడిన దేశ భక్తుడు బోసుఅన్నారు. తన మేద శక్తీ తో ప్రపంచ దేశాలలో భారత దేశ గౌరవాన్ని నిలబెట్టిన మహనీయుడు బోసని కొనియాడారు. అనంతరం సధనం పిల్లలకు బిస్కెట్ పాకెట్స్, పెన్నులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన సేవా సమితి సభ్యులను నగర కాంగ్రెస్ అధ్యక్షులు బాలేపల్లి అభినందిచారు.

## గోరక్షణ పేట రహదారి పూర్తి చేయాలని మాజీ ఎంపీ మార్గాని భరత్ ఆధ్వర్యంలో నిరసన




**రాజమహేంద్రవరం, పేన్ పవర్, జనవరి 23:** స్థానిక 14 వ వార్డ్ పర్యటనలో భాగంగా గోరక్షణ పేట లో అధ్వాన్న స్థితిలో ఉన్న రహదారి వద్ద శుక్రవారం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ నిరసన కార్యక్రమం చేపట్టారు. చాలా కాలం గా గోరక్షణ పేట రహదారి అధ్వాన్న స్థితిలో ఉండి ప్రయాణికులు, పాదాచారులు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుని భరత్ నిరసన వ్యక్తం చేశారు.
సిటీ పార్టీ శ్రేణులు, వార్డు నాయకులతో గోరక్షణ పేట వద్ద రహదారి పరిస్థితి చూసి తక్షణమే రహదారి పనులు పూర్తి చేయాలని కోరారు. రహదారి నిర్మాణం పూర్తి చేయాలని స్థానిక ప్రజలతో ఫ్లెక్సీ మీద సంతకాల సేకరణ భరత్ చేపట్టారు.
కూటమి ప్రభుత్వంలో యంత్రాంగం ప్రజల కష్టాలను, ఇబ్బందులను పట్టించుకోవడం లేదని దానికి నిదర్శనం ఈ రోడ్ స్థితేనన్నారు. త్వరతిగతిన ఈ రహదారి పనులు పూర్తి చేయని పక్షంలో పార్టీ సభ్యులు, ప్రజలతో దీక్షకు పూనుకుంటామని భరత్ తెలిపారు.
భవిష్యత్తులో నగర ప్రజల సమస్యలు, ఇబ్బందులు మీద సేవ్ రాజమండ్రి నినాదంతో ముందుకు వెళ్తామని, ప్రజా వ్యతిరేక కార్యక్రమంలో పార్టీ తరపున తాను, పార్టీ శ్రేణులు ప్రజలకు నిత్యం తోడుగా ఉంటామని తెలిపారు.
14 వార్డు లో జరిగిన ఈ కార్యక్రమాన్నీ నిర్వహించిన జొన్నాడ విల్సన్ మిత్ర బృందానికి కృతజ్ఞతలు భరత్ తెలిపారు.

# విద్యలకు మూల దేవత మేధా సరస్వతి.





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 23.**విద్యలకు మూల దేవత మేధా సరస్వతి దేవి అని ఏపీ నిట్ డీన్ స్టూడెంట్స్ కెరీర్, అలుమ్ని ఇంటర్నేషనల్ రిలేషన్స్ డాక్టర్ జీ బి.వీరేష్ కుమార్ సూచించారు. ఏపీ నిట్ లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సెంట్రల్ లైబ్రరీలో వసంత పంచమి, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రంధాలయ చైర్మన్, ఆచార్యులు కార్తికేయ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వీరేష్ కుమార్ మాట్లాడుతూ మెదస్సుకు ప్రతిరూపం సరస్వతి అమ్మవారని, విద్యతోపాటు, బుద్ధి, జ్ఞానం, ఆనందం, శక్తిని ప్రసాధించేది ఈ అమ్మ వారేనన్నారు. చీకటి అనే అజ్ఞానాన్ని తొలగించి జ్ఞాన సంబంధ వెలుగును ప్రసాధించేది ఈ చదువుల తల్లేనని తెలిపారు. అమ్మవారి కరుణా కటాక్షం, అనుగ్రహం కలిగితే జ్ఞానవంతులుగాను, మేధావులుగాను రాణిస్తారని చెప్పారు. దేశ స్వాతంత్రం కోసం సాయుధ పోరాటాన్ని ఎంచుకుని బ్రిటీషర్లను దేశం నుంచి తరిమికొట్టిన ఘనత సుభాష్ చంద్రబోస్ కే దక్కుతుందని కొనియాడారు. ముందుగా సరస్వతి దేవి, సుభాష్ చంద్రబోస్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు సుదర్శన్ ధ్రువ, అసిస్టెంట్ లైబ్రేరియన్ కమల మహంతి, సూపరిండెంటెంట్ గోపాలకృష్ణ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా రిక్షా కార్మికులకు బట్టలు పంపిణీ చేసిన గొర్రెల శ్రీధర్





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 23.**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ గొర్రెల శ్రీధర్ ఆధ్వర్యంలో శ్రీ విశ్వదర్గేశ్వరి సమేత మరియు ఆనందేస్వర స్వామి వారి ఆలయంలో మరియు శ్రీ మారుతి స్వామి వారి ఆలయంలో విశేష పూజ కార్యక్రమంలు నిర్వహించారు... ఈ కార్యక్రమంలో భావన కార్మిక కార్పొరేషన్ చైర్మన్, తాడేపల్లిగూడెం టిడిపి ఇంచార్జి శ్రీ వలవల బాబ్జీ మరియు టీడీపీ ముఖ్య నాయకులు హాజరయ్యారు. అనంతరం తెలుగుదేశం పార్టీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ గొర్రెల శ్రీధర్ ఆధ్వర్యంలో స్థానిక రేలంగి సెంటర్ లో రిక్షా కార్మిక సోదరుల అధ్యర్యయం లో కేక్ కట్ చేసి తినిపించారు. అనంతరం రిక్షా కార్మికుల కు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాతురి రామ్ ప్రసాద్, కొల్లి రామవతి, దాసరి కృష్ణవేణి, శుభ్రధ నాయకులు పాల్గొన్నారు

# మంత్రి నారా లోకేష్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలి


**-ఖండవిల్లి లక్ష్మి సారధ్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ జనవరి 23:** హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆంధ్ర తెలంగాణ మహిళా చైర్మన్ , టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా సెక్రటరీ, ఆల్ ఇండియా షెడ్యూల్డ్ కులాల రాష్ట్ర మహిళా విభాగం ప్రెసిడెంట్ డాక్టర్ ఖండవల్లి లక్ష్మి ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా నామవారం లోని మానవీయ ఐక్య సేవ అసోసియేషన్ వృద్ధుల ఆశ్రమంలో పేదలకు భోజనాలు అందించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ, మంత్రి లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు అందజేస్తున్నామన్నారు.

ఇప్పటికే మంత్రిగా ఎన్నో విజయవంతమైన కార్యక్రమాలు చేస్తున్న మంత్రి లోకేష్ యువతకు మంచి భరోసా ఇచ్చే నాయకుడుగా ఎదగాలని లక్ష్మి ఆకాంక్షించారు. మంత్రి లోకేష్ కి ఇంకా ఉన్నతికి ఎదగాలని ఆశ్రమంలో ఉన్నవారంతా ప్రార్థించారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకురాలు చాపల సత్యవతి, కిల్లాడి బేబీ, కామరెడ్డి నాగు, నిఖిల్ అఖిల్, సంస్థ నిర్వాహకులు తానేటి శ్రీనివాస్, ఖండవల్లి యువసేన మిత్రులు పాల్గొన్నారు.

# కార్యదక్షుడు నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలలోఎమ్మెల్యే బొలిశెట్టి.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 23.**రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కార్యదక్షత కలిగిన యువ నాయకుడని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.

నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో యువతకు విద్యా ఉపాధి అవకాశాలు కల్పించడానికి లోకేష్ ప్రశంసనీయమైన కృషి చేస్తున్నారని అన్నారు. విదేశీ పెట్టుబడులను ఆకర్షించి రాష్ట్రంలో ప్రముఖ కంపెనీలు ఏర్పాటు అయ్యే విధంగా లోకేష్ పనిచేస్తున్నారని అన్నారు.

తెలుగుదేశం పార్టీని సమర్థవంతంగా నిర్వహించే దీక్షాదక్షతలు నారా లోకేష్ కు ఉన్నాయని, ఆయన నాయకత్వంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేస్తున్నారని అన్నారు. ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని రాష్ట్రానికి తీసుకురావటంలో లోకేష్ చక్కని కృషి చేస్తున్నారని అన్నారు. లోకేష్ స్ఫూర్తితో జనసేన, టిడిపి, బిజెపి శ్రేణులు సమిష్టిగా ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన యువనేత బొలిశెట్టి రాజేష్ ఆధ్వర్యంలో పుట్టినరోజు కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇంచార్జి ఈటకోట తాతాజీ, తోట రాజా, నీలపాల దినేష్, పాలూరి వెంకటేశ్వరరావు, కాళ్ల గోపికృష్ణ,చాపల రమేష్, గొర్రెల శ్రీధర్, మద్దిపాటి ధర్మేంద్ర, చెరుకూరి సోమశేఖర్, వర్తనపల్లి కాశి,పుల్లా బాబి, కిలపర్తి వెంకటరావు, మద్దాల మణికుమార్, నీలం సురేష్, కట్టు బోయిన వెంకటలక్ష్మి, దాట్ల జగన్నాథరాజు, నడపన అచ్యుతం, వాడపల్లి సుబ్బరాజు, దాగరపు శ్రీను, దారపు రెడ్డి శ్రీను, ముత్యాల పండు, మట్ట రామకృష్ణ, సూరపు శ్రీను,పేతినగిరి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టాటా ఎలక్ట్రానిక్స్‌లో ఉద్యోగాలకు 57 మంది ఎంపిక హోసూరు కు పయనం



అభినందించిన ఇంచార్జి జిల్లా కలెక్టర్ పి వై. మేఘా స్వరూప్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 23:**కర్ణాటక రాష్ట్రం హోసూరు ప్రాంతంలో ఉన్న టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీలో మొబైల్ ఆపరేటర్ పోస్టులకు తూర్పు గోదావరి జిల్లాకు చెందిన 57 మంది యువత ఎంపికయ్యారనీ ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై మేఘా స్వరూప్ తెలియ చేశారు. స్థానిక కలెక్టరేట్ నుంచి ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై. మేఘ స్వరూప్ జెండా ఊపి బస్సులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, వికాస్ ద్వారా అందుబాటులోకి వస్తున్న అవకాశాలను అర్హులైన యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులను కలెక్టరేట్ నుంచి ప్రత్యేక బస్సులలో హోసూరుకు పంపించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నిరుద్యోగ యువత కు నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం జిల్లా యంత్రాంగం తరపున వికాస్ ద్వారా ఈ ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు ఆయన తెలిపారు. యువతకు మెరుగైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం లో భాగంగా ప్రతి శనివారం కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ఉద్యోగ మేళాలను కూడా నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని వికాస్ పిడి కె లచ్చా రావు కోరారు. ఈ కార్యక్రమంలో వికాస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కే. లచ్చా రావు, వికాస్ జిల్లా మేనేజర్ బాబు, ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉపాధి కల్పనే ధ్యేయంగా లోకేష్ కృషి



లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ జనవరి 23:**రాష్ట్ర ఐటీ – విద్యా శాఖామాత్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఒక బ్రాండ్ ని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. జాబ్ క్రియేటర్ అని కితాబునిచ్చారు. దావోస్‌లో పెట్టుబడులు కోసం శ్రమిస్తున్నారని వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ సంయుక్త కృషి వల్ల భారతదేశంలో 25 శాతం ప్రైవేట్ పెట్టుబడులు ఏపీకి వస్తున్నాయన్నారు. మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజును పురస్కరించుకుని కోరుకొండ రోడ్డులోని పెట్రోల్ బంక్ వద్ద కేక్ కట్ చేసి లోకేష్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సుబ్రహ్మణ్య స్వామి ఆలయం వద్ద చెట్లు నాటారు. పర్యావరణ పరిరక్షణ కోసం కోరుకొండ రోడ్డులోని మార్కెట్ యార్డులోని రైతు బజారులో జూట్ బ్యాగ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు నాయకుడు, తెలుగుదేశం పార్టీకి దిక్సూచి ఐటీ–విద్యా శాఖ మంత్రి లోకేష్ అని అన్నారు.

100 పాదయాత్రలు చేసినా వైకాపాకు మళ్లీ అధికారం కల్లా ...

లోకేష్ పాదయాత్ర చేస్తుంటే డిఎస్సీ, ఉద్యోగాలు, రాష్ట్ర భవిష్యత్తు గురించి యువత అడిగిందన్నారు. రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిన జగన్ ఏ ముఖం పెట్టుకుని యాత్రకు బయలుదేరు తున్నారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్. చంద్రన్న బీమా తీసేశారు... పండుగలకు ఇచ్చే కానుకలు తీసేశారు.. జీతాలు ఆలస్యంగా వేసే వారని గుర్తు చేశారు. అయితే కూటని అధికారంలోకి వచ్చిన తరువాత జీతాలు, ఎలవెన్స్ ఇస్తున్నామన్నారు. జగన్ పాదయాత్ర కాస్ట్లీ అని, వుడెన్ ఫ్లోరింగ్, మసాజ్ లు ఉంటారని ఎద్దేవా చేశారు. వంద పాదయాత్రలు చేసినా... తలకిందులుగా తపస్సు చేసినా వైకాపా మళ్లీ అధికారంలోకి రావడం అసాధ్యమన్నారు. ప్లాస్టిక్ నిర్మూలన ఒక రోజులో జరగదని, అది నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. తెలుగుదేశం పార్టీ తరపున సుమారు 2000 జూట్ బ్యాగ్ లు పంపిణీ చేశారని వివరించారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సే నో టూ డ్రగ్స్ కార్యక్రమాన్ని తాము చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామన్నారు. విద్యా సంస్థల్లో స్టూడెంట్స్ తో మీటింగ్ లు, ఈగల్ టీమ్ తో కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. డ్రగ్స్ , వినియోగం పట్ల, జరిగే పరిణామాల పట్ల విద్యార్థుల్లో అవగాహన తీసుకువ స్తున్నామన్నారు. గ్రీన్ రాజమండ్రి... ఆరోగ్య రాజమండ్రి కోసం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. మొక్కలు కాదు 20–25 అడుగుల చెట్లు నాటున్నా మన్నారు. కఠిన వాతావరణాన్ని తట్టుకుని త్వరగా ఎదిగే చెట్లను మాత్రమే నాటుతున్నామన్నారు. గ్రీన్ కవర్ కోసం మొదటి ఫేజ్ లో 60 చెట్లు నాటామని, లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా 80 చెట్లు నాటామన్నారు. ప్రతి చెట్టు దగ్గర బాధ్యత తీసుకునేవారి వివరాలు రికార్డ్ చేసి, మాటూరు సిద్దు స్వచ్ఛంద సంస్థలకు అప్పగించడం జరుగుతోందన్నారు. కార్యకర్తలే పార్టీకి సుప్రీమ్ అని ఆ గౌరవం ఎక్కడా తగ్గకుండా పని చేస్తున్నామన్నారు. . కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా చూస్తారన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన, ప్రజలు, మీడియా కృషి చేస్తే రాజమహేంద్రవరం ప్లాస్టిక్ రహితంగా మారుతుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ప్లాస్టిక్‌ను నిర్మూలన సాధ్యం కాదుకానీ... నియంత్రణలో మాత్రం ఉంటుందన్నారు. పుష్కరాల నాటికి నగరంలో ప్లాస్టిక్ వినియోగాన్ని దాదాపుగా తగ్గించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు (24న) నన్నయలో వందేమాతరం గేయం 150 ఏళ్ల వేడుకలు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 23** :వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శనివారం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను వీసీ తెలియజేస్తూ స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి 150 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం "వందేమాతరం 150 ఏళ్ళ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రూడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, తూర్పుగోదావరి జిల్లా ఇంఛార్జి కలెక్టర్ వై. మేఘ స్వరూప్ అధికారులు, నాయకులు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల యాజమాన్యాలు, అధ్యాపకులు హాజరవుతారని చెప్పారు. గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్, ఎస్.కె.ఆర్.ఉమెన్స్ కాలేజ్, ఎస్.కె.వి.టి.డిగ్రీ కాలేజ్ నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని, ఆదిత్య యూనివర్సిటీ, గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ, ఐ.ఎస్.టి.ఎస్ వంటి విద్యాసంస్థల నుండి వేలాది మంది అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు ఈ 150 ఏళ్ళ వేడుకలకు హాజరు అవుతారని చెప్పారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో భారీ జాతీయ జెండా ప్రదర్శన, వేలాది మంది విద్యార్థులచే "వందేమాతరం గేయాలాపన", సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. భారత స్వాతంత్ర్య ఉద్యమానికి నినాదంగా మారిన వందేమాతరం కేవలం పాట మాత్రమే కాకుండా దేశభక్తి, ఐక్యత, త్యాగం, ధైర్యానికి ప్రతీకగా నిలిచిందని అదే స్ఫూర్తితో విద్యార్థిని, విద్యార్థులంతా పెద్ద ఎత్తున హాజరై వందేమాతరం 150 ఏళ్ళ వేడుకలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పొ. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల కార్యాలయం లో ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 23:**యువనేత, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటి, విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని, రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి కార్యాలయం లో డాక్టర్ గోరంట్ల రవి రామ్ కిరణ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులతో కలిసి డాక్టర్ రవి కిరణ్ కేక్ కటింగ్ చేసి పండ్లు పంపిణీ చేశారు. యువత , విద్యార్థుల భవిష్యత్తు కోసం నిత్యం కృషి చేస్తున్న లోకేష్ కు సంపూర్ణ ఆయురారోగ్యాలు కలగాలని, రాబోయే రోజుల్లో మరింత ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. బాణాసంచా కాల్చి జై లోకేష్ అనే నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.సీ చైర్మన్ మార్ని వాసుదేవ్, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్, కడియం మండల తెదేపా అధ్యక్షులు వెలుగుబంటి రఘురాం, ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ, కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్లు పందూరి అప్పారావు, దాలిపర్తి వేమన, డైరెక్టర్లు కర్రీ అప్పలస్వామి, మద్దా మణి, చెల్లుబోయిన శ్రీనివాస్, గంగిన హనుమంతరావు, పిన్నమరెడ్డి ఈశ్వరుడు, నున్న కృష్ణ, అడ్డాల శ్రీను, దండమూడి ప్రసాద్, గంగిన నాని, ప్రత్తిపాటి రామారావు చౌదరి, దండమూడి తేజ, దండమూడి ప్రమీల, మట్ట శ్రీను, దుద్దుపూడి రమేష్, నిచ్చెనకోళ్ల సత్తిబాబు, శీలం గోవిందు, రొంపిచర్ల యాంటోని, ఏడాకుల వెంకటేశ్వరరావు, కుంచె హనుమంతరావు, చలమూరి సత్యనారాయణ, తాడేపల్లి నాగరాజు, బొప్పన నాగేశ్వరరావు, ఆళ్ల ఆనందరావు, గుర్రపు సత్యనారాయణ, గుత్తుల కిషోర్, చిట్టిబోయిన శ్రీనివాస్, పీత వంశీ, బూర దుర్గారావు, పల్లి సాయి, పుక్కళ్ల రాజు, బైరెత్తి సరోజినీ దేవి, పత్తి మంగ, వాసుపల్లి అనంతలక్ష్మి, బండి నాగమణి, రామోజీ గౌరీ, సుబ్బాయమ్మ, కోటిపల్లి అమ్ములు, వెంకటలక్ష్మి, నాగవర్ధిని, కుసుమ, ఐ.టి.డి.పి సభ్యులు కోరాడ వెంకటేష్, ఎమ్మెస్సార్ శ్రీను, చౌడాడ లాజర్, రాయుడు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల సమస్యల పరిష్కారానికి "పోలీస్ సంపర్క్" నకు జిల్లా ఎస్పీ శ్రీకారం




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 23**

పోలీస్ గ్రీవెన్స్ డే" ను నిర్వహించి, జిల్లా సిబ్బంది సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తూ, వారి సంక్షేమానికి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ కృషి చేస్తున్నారు. దీనిలో భాగంగా "పోలీస్ సంపర్క్" అనే నూతన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీకారం చుట్టడం జరిగింది. దీని ద్వారా ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు జిల్లా పోలీస్ యంత్రాంగానికి ఎస్పీ ఫోన్ ద్వారా అందుబాటులో ఉండి వారితో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరిస్తామన్నారు.

జిల్లాలో పనిచేసే పోలీసు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, ప్రతి వారంలో శుక్రవారం రోజున నిర్వహించే "పోలీస్ గ్రీవెన్స్ డే" ను జిల్లా ఎస్పీ నిర్వహించి, సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకుని, వారి నుండి అర్జీలను స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని అన్నారు. జిల్లా పోలీస్ యంత్రాంగం సంక్షేమమే ముఖ్య ధ్యేయంగా పనిచేస్తున్నామని ఆయన తెలియజేశారు.

# గిరిజన మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ






గిరి కిరణం ఆగ్రో ఫౌండేషన్ నూతన బ్రాంచ్ ప్రారంభం

**గంగవరం, పెన్ పవర్, జనవరి 23:**గిరిజన ప్రాంత మహిళలకు ఉపాధి అవకాశాలను పెంపొందించడానికి, ఉచిత కుట్టు శిక్షణలు మరియు ఇతర సామర్థ్యాభివృద్ధి కార్యక్రమాలు అందించే విధంగా గిరి కిరణం ఆగ్రో ఫౌండ్ ఫౌండేషన్ కృషి చేస్తోందని చైర్మన్ వెంకటరమణ మరియు గిరి కిరణం ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ అచ్చుత రత్నం (బేబి) తెలిపారు. శుక్రవారం గంగవరం ప్రాంతంలో సంస్థ కొత్త బ్రాంచ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. మహిళలకు ఉపాధి అవకాశాలను పెంపొందించడం, గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణ, తాగునీటి వసతులను మెరుగుపరిచే అంశాలను సంస్థ లక్ష్యంగా చేసుకుంటుందని వారు వివరించారు. కార్యాలయంలోని వివిధ విభాగాలను ఎంపీడీవో లక్ష్మణరావు, రంపచోడవరం జడ్పీటీసీ పండా వెంకటలక్ష్మి, ఎంపీపీ బంధం శ్రీదేవి, మారేడుమిల్లి ఎంపీపీ సార్ల. లలితకుమారి, గంగవరం వైస్ ఎంపీపీ గంగాదేవి తదితరులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ పద్మావతి, సర్పంచులు రమణమ్మ, లీలావతి, తమన్న దొర, శివ దొర, విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయుడు రాజేంద్రప్రసాద్, మాజీ సర్పంచ్ పి. రామకృష్ణ దొర తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపూడిలోని సెయింట్ యూజిన్ స్కూల్లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి



**తాళ్లపూడి, పెన్ పవర్, జనవరి 23:**భారతదేశంలల స్వాతంత్ర్యం సాధించటంలో ప్రముఖులైన వారిలో ఒకరైన నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతిని మండల కేంద్రమైన తాళ్లపూడి లోని సెయింట్ యూజిన్ స్కూల్లో ఫాదర్ జాన్ బ్రిటో అద్వర్యంలో నిర్వహించారు. ఫాదర్ ఆరోన్ మాట్లాడుతూ నేతాజీ బ్రిటిష్ ప్రభుత్వానికి గడగడ లాడించారని, నేతాజీ స్వాతంత్ర్యం గురించి ఇచ్చిన పిలుపు, డిమాండ్ల ఫ్ల కార్డులను ప్రదర్శించారు. ఆయన స్ఫూర్తితో ఆజాద్ హింద్ ఫౌజ్ అనే దళాన్ని ఏర్పాటు చేసిన ధైర్యమున్న వ్యక్తి అని అన్నారు. కార్యక్రమంలో బోధన సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లక్కొండ లో పొలంబడి-క్షేత్ర దినోత్సవం

మండల వ్యవసాయ అధికారి-విశ్వనాథ్



**గంగవరం, పెన్ పవర్, జనవరి 23:** మండలం లో గల లక్కొండ లో పొలంబడి క్షేత్ర దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి విశ్వనాథ్ మాట్లాడుతూ పొలంబడి కార్యక్రమం లో తక్కువ పెట్టుబడి తో నాణ్యమైన, అధిక దిగుబడులు పొందే విధానాలు, రసాయనిక ఎరువులు తగ్గించి, సేంద్రియ ఎరువు ల వాడకం. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు తద్వారా ఆరోగ్య వంతమైన పంటలను ప్రజలకు ఎలా అందివ్వచ్చో విపులంగా వివరించడం జరిగింది. సాగు రైతుల అనుభవాలు, వారు నేర్చుకొన్న సాగు విధానాలు, దిగుబడిలో అలాగే సాగు విజ్ఞానంలో పొలంబడి రైతుకు సాధారణ రైతుకు మధ్య వ్యత్యాసాన్ని రైతులు వివరించడం జరిగింది. ఉపాధి హామీ పథకం ఏపీఓ ప్రకాష్ మాట్లాడుతూ దిగుబడి తగ్గిన ముదురు జీడిమామిడి తోటల రైతులు తోటలను నిర్మూలించి ముందుకు వస్తే 3 సంవత్సరాల పూర్తి సాగు ఖర్చులు ప్రభుత్వమే భరిస్తూ రైతులకు కావాల్సిన మొక్కలు పంపిణీ చేయుట జరుగుతుందని, 100% ఉపాధి పనులు నిర్వహించు కోగలిగితే-రోడ్డు పనులు కూడా చేపట్టు కోవచ్చని రైతులకు తెలిపారు. ఏబీఎఫ్ హేమ మాధురి మాట్లాడుతూ జిల్లాలో వెనక బడిన మండలాల్లో గంగవరం కూడా ఒకటని, కేంద్ర ప్రభుత్వ పథకాలు 100% ఉపయోగించు కోవాలని తెలిపారు. ఈ సమావేశం లో లక్కొండ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, నాయకులు-బద్రి, నాగేష్ రెడ్డి, అగ్రికల్చర్ అసిస్టెంట్ లు-భాస్కర్, శ్రీను, రైతులు పాల్గొన్నారు

## "ఆత్మ"-అడ్డతీగల బ్లాక్ ఆధ్వర్యంలో- వివిధ పంటల సాగు పద్ధతులు, పధకాల పై శిక్షణా కార్యక్రమం



**గంగవరం, పెన్ పవర్, జనవరి 23:**మండలంలో గల లక్కొండ గ్రామం లో ఆత్మ-అడ్డతీగల బ్లాక్ ఆధ్వర్యంలో-వివిధ పంటల సాగు-యాజమాన్య పద్ధతులు పై రైతులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి విశ్వనాథ్ మాట్లాడుతూ భుసారా పరీక్షలు-లాభాలు -వరి, జీడిమామిడి, దుంప, మొక్కజొన్న పంటల సాగు-యాజమాన్య పద్ధతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు. డిజిటల్ అగ్రికల్చర్-పంట విధానాలలో మార్పు.
డ్రోన్ వాడకం, నానో యూరియా వాడకం, ఫార్మర్ ఐడి నమోదు, ఫార్మర్ యాప్,
రసాయనిక ఎరువులు తగ్గించి, సేంద్రియ ఎరువుల వాడకం ప్రభుత్వ పథకాలు-అమలు
గూర్చి వివరించారు. ఈ సమావేశంలో లక్కొండ సర్పంచ్ ప్రతాపరెడ్డి ,ఉపాధి హామీ పథకం ఏపీఓ ప్రకాష్, నాయకులు-బద్రి, నాగేష్ రెడ్డి, అగ్రికల్చర్ అసిస్టెంట్ లు-భాస్కర్, శ్రీను, రైతులు పాల్గొన్నారు

## సువర్లవాడలో వ్యవసాయ అవగాహన శిక్షణ కార్యక్రమం






**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జనవరి 23:**జాతీయ వాణిజ్య వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజమండ్రి ఆధ్వర్యంలో రంపచోడవరం సువర్లవాడ గ్రామంలో వ్యవసాయ అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిగా విచ్చేసిన సీనియర్ శాస్త్రవేత్త, ట్రైబల్ సబ్ ప్లాన్ కమిటీ చైర్మన్ డా. కె. సుమన్ కళ్యాణి మాట్లాడుతూ"అంతరించిపోతున్న అటవీ సంపదను కాపాడుకోవడం, విలువల ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించడం కోసం శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం" అని తెలిపారు. ఈ సందర్భంగా గిరిజన ఉప ప్రణాళిక నిధులతో రైతులకు ఉచితంగా టార్పాలిన్లు, బ్యాటరీ స్ప్రేయర్లు పంపిణీ చేయడం జరిగింది. డిహెచ్ఓ జీడి మామిడి మొక్కల పెంపకం, ముదురు తోటల్లో తీసుకోవాల్సిన జాగర్తల గురించి వివరించారు. డిఆర్డిఏ పిడి దేగలయ్య మాట్లాడుతూ గ్రామ సంఘాల అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని, సకాలంలో బ్యాంకులకు రుణాల చెల్లింపులు చేయడం ద్వారా అదనపు రుణాలు పొంది అభివృద్ధిని సాధించవచ్చని సూచించారు. వ్యవసాయ అధికారి కె. లక్ష్మణరావు ఆరోగ్యవంతమైన పంటలు పండించాలని, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా. హేమలత, సర్పంచ్ కె. పండు దొర, ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, వేములకొండ సెక్రెటరీ, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## లక్కొండలో బాల్య వివాహ ముక్త భారత్ కార్యక్రమం



**గంగవరం, పెన్ పవర్, జనవరి 23:**లక్కొండ అంగన్వాడీ కేంద్రంలో ఐ సి డి ఎస్ సి డి పి ఓ సుచరిత ఆది లక్ష్మీ ఆధ్వర్యంలో బాల్య వివాహ ముక్త భారత్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్య, ఆరోగ్యం, కుటుంబ సదుపాయాలపై బాల్య వివాహాల నష్టాల గురించి వివరించారు .ముఖ్యంగా ఆడపిల్లలకు 18, అబ్బాయిలకు 21సంవత్సరాలు తర్వాతే వివాహం చేయడం చట్టపరంగా, శారీరక మరియు మానసిక అభివృద్ధి పరంగా మంచిదని సూచన ఇచ్చారు. ఈ కార్యక్రమంల ఏ బిఎఫ్ హేమ మాధురి, స్కూల్ ప్రధానోపాధ్యాయుడు. రఘు బాబు, ఐసిడిఎస్ సూపర్వైజర్ కె. కుమారి, అంగన్వాడీ వర్కర్స్ పీ. రమణమ్మ, పీ. లక్ష్మీ దేవి మరియు స్థానిక లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ జన్మదిన వేడుకలు రక్తదాన శిబిరం..

- బూరుగుపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భారీగా రక్తదానం..
- రక్తదానం చేసిన తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి..



**కోరుకొండ, పెన్ పవర్, జనవరి 23:**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఐటీ శాఖ మంత్రి గౌరవనీయులు నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడంతో పాటు సేవాభావంతో బ్లడ్ డొనేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని రూడా చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మరియు రాజానగరం నియోజకవర్గ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి ప్రారంభించి, రక్తదాన శిబిరాన్ని ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ,నారా లోకేష్ యువతకు ఆదర్శప్రాయమైన నాయకుడని, ప్రజాసేవలో ఆయన నిబద్ధత ప్రశంసనీయమని అన్నారు. సమాజంలో రక్త కొరత సమస్యను దృష్టిలో ఉంచుకొని, సేవాభావంతో ఇలాంటి రక్తదాన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా అనేకమంది ప్రాణాలను రక్షించవచ్చని తెలిపారు. తెలుగుదేశం పార్టీ సేవా భావంతో ముందుకు సాగుతుందని, ప్రజల అవసరాలకు ఎల్లప్పుడూ పార్టీ అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజమహేంద్రవరం సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ నారా లోకేష్ యువతలో నూతన ఉత్సాహాన్ని నింపుతున్న నాయకుడని కొనియాడారు. ఐటీ, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనలో ఆయన చేస్తున్న కృషి రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతోందని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా పార్టీ ప్రజలకు మరింత చేరువవుతుందని, రక్తదానం వంటి మహత్తర కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని శాసనసభ్యులు అన్నారు.

టీడీపీ యువ నాయకులు,ఆరోగ్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. గోరంట్ల రవిరామ్ కిరణ్ గారు మాట్లాడుతూ, రక్తదానం అనేది అత్యున్నత మానవీయ సేవ అని అన్నారు. ఒక్క యూనిట్ రక్తం ద్వారా ముగ్గురు వరకు ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ,యువత పెద్ద సంఖ్యలో రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య రంగంలో తెలుగుదేశం పార్టీ చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు దోహదపడతాయని తెలిపారు. నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో సేవా భావాన్ని మరింత బలోపేతం చేసిందని నాయకులు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా పని చేస్తుందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. రక్తదానం చేసిన దాతలకు పార్టీ నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ సేవా కార్యక్రమం ద్వారా అనేక మంది అత్యవసర రోగులకు అవసరమైన రక్తాన్ని అందించే అవకాశం కలిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పార్టీ శ్రేణుల్లో సామాజిక బాధ్యత, మానవీయ విలువలు మరింత బలోపేతం అయ్యాయని, ప్రజల మధ్య తెలుగుదేశం పార్టీపై విశ్వాసం మరింత పెరిగిందని ఈ సందర్భంగా నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంటే కేశవరావు, మార్ని రాము, వంకా మల్లిబాబు,గంగిశెట్టి చంటిబాబు, అడపా వీరబాబు,సూదిని గంగాధర్, రొంగల శ్రీను, మాత ప్రభు, కొయ్య సామ్యూల్, పీత శ్రీను, మార్ని బుజ్జి, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మలకపల్లిలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు





**తాళ్లపూడి, పెన్ పవర్, జనవరి 23:**ఆంధ్ర ప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా తాళ్లపూడి మండలం మలకపల్లిలో విలేజ్ డవలప్మెంట్ ట్రస్ట్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంప్, రక్తదాన శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఆంధ్రా షుగర్స్ జే.ఎమ్.డి పెండ్యాల అచ్చిబాబు, కొవ్వూరు నియోజకవర్గ శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ప్రజల అభివృద్ధి పైనే కాకుండా వారి ఆరోగ్య పరిస్థితులపై కూడా ఎన్డీయే కూటమి నాయకుల దృష్టి సారిస్తున్న ఫలితమే మలకపల్లిలో ఎం.వి.డి.టి ద్వారా చేపట్టే మెగా వైద్య శిబిరాలు నిదర్శనమని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మెడికల్ క్యాంపులో క్యాన్సర్, బీపీ, షుగర్ పలు వ్యాధులకు టెస్ట్ లు చేసి, మెడిసిన్స్ ఇస్తున్నారని, ప్రజలందరూ ఈ మెడికల్ సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టుమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంఠమణి రామకృష్ణ, గ్రామ సర్పచ్ రాపాక రాజేశ్వరి తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయాన్ని ప్రారంభించిన తాసిల్దార్ ధర్మేంద్ర



**కూనవరం,పెన్ పవర్,జనవరి 24.**మండల కేంద్రంలోని టేకుల బోరు నందు ఉన్న గత హాస్టల్ ను వేరొక చోటకు మార్చుడంతో ఆ భవనానికి నూతన హంగులతో ఏర్పాటుచేసిన ఎంపీడీవో కార్యాలయాని తాసిల్దార్ ధర్మేంద్ర రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. జనసేన మండల అధ్యక్షుడు నరేంద్ర మాట్లాడుతూ ఎంపీడీవో కార్యాలయం మండల కేంద్రానికి దూరంగా జగ్గవరంలో ఉండడంతో ప్రజలకు అందుబాటులో లేక ఇబ్బందులకు గురయ్యారని, ఎంపీడీవో కార్యాలయం మండల కేంద్రానికి రావడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ మల్లంపల్లి హేమంత్,జడ్పిటిసి గుజ్జా విజయ, ఎంపీడీవో ఆశీర్వాదం,డిప్యూటీ ఎంపీడీవో జగన్నాథం,మాజీ ఎంపీపీ పోడియం అప్పారావు,చెలికాని ఉమా,వైస్ ప్రెసిడెంట్ బుడుగుల బద్రి తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సు డ్రైవర్లకు డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు




**సీతానగరం, పెన్ పవర్, జనవరి 23:**తూర్పుగోదావరి జిల్లా రవాణా శాఖ అధికారి సురేష్ ఆదేశాల మేరకు రవాణా శాఖ అధికారులు సీతానగరం మండలంలోని పలు ప్రైవేటు పాఠశాల స్కూల్ బస్సుల డ్రైవర్లకు శుక్రవారం డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. సాయంత్రంవివిధ ప్రాం తాల్లో ప్రైవేటు పాఠశాల బస్సులను ఆపి పరీక్షలు జరిపారు. కొందరు స్కూల్ బస్సుల డ్రైవర్లు మద్యం సేవించి విధుల్లోకి వస్తున్నారనే సమాచారంతో పరీక్షలు జరిపామన్నారు. పిల్లల జీవితాలు డ్రైవర్ల చేతుల్లో ఉంటాయన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమైనా కఠిన చర్యలు తప్పవన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుపడితే వారి వాహనాలను సీజ్ చేసి లైసెన్సులను రద్దు చేస్తామని తెలిపారు. వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు ఉండేలా చూసుకోవాలని, లేకపోతే అపరాధ రుసుం భారీగా విధిస్తామని తెలిపారు.

ప్రమాదాలు జరుగకూడదనే ముందస్తు చర్యల్లో భాగం గా తనిఖీలు చేపట్టినట్లు రవాణా శాఖ అధికారులు పేర్కొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# ఏపీకి పెట్టుబడుల వెల్లువ

**అమరావతి, జనవరి 23, పెన్ పవర్:** ప్రపంచ పెట్టుబడుల సదస్సులో ఏపీ సత్తా చాటుతోంది. పెద్ద ఎత్తున పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షిస్తోంది. సీఎం చంద్రబాబు నేతృత్వంలో ప్రత్యేక బృందం ప్రపంచ పెట్టుబడుల సదస్సుకు హాజరైంది. మంత్రి నారా లోకేష్ సైతం ఈ బృందంలో ఉన్నారు. అయితే మన దేశం నుంచి పది రాష్ట్రాలు పెవిలియన్లు ఏర్పాటు చేశాయి. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలు పోటీపడ్డాయి. కానీ అందులో ఏపీ ముందు వరుసలో నిలవడం విశేషం. చంద్రబాబు నేతృత్వంలో దావోస్ పర్యటన ఏపీ పారిశ్రామిక చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం అని టాక్ నడుస్తోంది. ముఖ్యంగా ఆర్ఎంజెడ్ గ్రూపు లక్ష కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చింది. అయితే లక్ష కోట్లు అనేది సంఖ్యా మాత్రమే కాదు. లక్షలాదిమంది యువత కలలను సాకారం చేసే ఒక భరోసా. విశాఖను డిజిటల్ రాజధానిగా, రాయలసీమను లాజిస్టిక్స్ హబ్ గా మార్చబోతున్న ఈ ప్రాజెక్టులు.. రాష్ట్ర జిడిపి ని పరుగులు పెట్టిస్తాయి అనడంలో ఎంత మాత్రం సందేహం లేదు. దేశంలో ఏపీని అగ్రగామిగా, పెట్టుబడుల గమ్యస్థానంగా నిలబెట్టనున్నాయి.ప్రముఖ రియల్ ఎస్టేట్ దిగ్గజంగా ఆర్ఎంజెడ్ ఉంది. ఏపీలో దాదాపు లక్ష కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఈ ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తే దేశంలో లక్షమందికి ఉద్యోగాలు అందించవచ్చు. రాష్ట్ర ప్రభుత్వంతో ఆర్ఎం జెడ్ ఒప్పందాలు కూడా చేసుకుంది. రాబోయే ఐదు,ఆరు సంవత్సరాల్లో మూడు ప్రధాన రంగాల్లో ఈ పెట్టుబడులు రానున్నాయి. విశాఖపట్నంలో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ హబ్ గా, డేటా సెంటర్ క్లస్టర్ గా మార్చేందుకు.. రాయలసీమలో ఇండస్ట్రియల్,, లాజిస్టిక్స్ పార్కు ఏర్పాటుకు ఆర్ ఎం జెడ్ ముందుకు రావడం విశేషం.

విశాఖలోని కాపులుప్పాడ ఐటీ పార్కులు 50 ఎకరాల విస్తీర్ణంలో.. పది మిలియన్ చదరపు అడుగుల భారీ జిసిసి పార్కును ఆర్ఎంజెడ్ అభివృద్ధి చేయనుంది. ఇది అంతర్జాతీయ కార్పొరేట్ సంస్థలను ఆకర్షించడమే కాకుండా.. ఉత్తరాంధ్రలో ఐటి ఎకో సిస్టంను సమూలంగా మార్చి వేయనుంది. భవిష్యత్తు తరాల కోసం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సేవలు అందించేందుకు గాను.. విశాఖ పరిసరాల్లో 1 గిగావాట్ సామర్థ్యంతో భారీ హైపర్ స్కేల్ డేటా సెంటర్ క్లస్టర్ను ఏర్పాటు చేయనున్నారు. 500 నుంచి 700 ఎకరాల్లో విస్తరించే ఈ ప్రాజెక్టు గ్రీన్ ఎనర్జీ ఆధారంగా పనిచేయనుంది.

మరోవైపు రాయలసీమలో ఇండస్ట్రియల్ లాజిస్టిక్స్ పార్కు ఏర్పాటు చేసేందుకు కూడా ఆర్ఎం జెడ్ ముందుకు వచ్చింది. టేకులపల్లి వద్ద వెయ్యి ఎకరాల్లో భారీ ఇండస్ట్రియల్ అండ్ లాజిస్టిక్స్ పార్కు ఏర్పాటు కానుంది. దీనివల్ల తయారీ, రవాణా రంగాల్లో వేల సంఖ్యలో యువతకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

మరోవైపు మూడో రోజు ప్రపంచ ప్రఖ్యాత పారిశ్రామిక దిగ్గజాలతో సమావేశం అవుతూ వస్తున్నారు చంద్రబాబు. దావోస్ లోని ఏపీ లాంజ్ లో చంద్రబాబుతో ఆర్సెలర్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్, సీఈఓ ఆదిత్య మిట్టల్ సమావేశం అయ్యారు. మంత్రులు నారా లోకేష్ తో పాటు టీజీ భరత్ కూడా పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లాలో ఆర్సెలర్ మిట్టల్ భారీ ఉక్కు కర్మాగార పురోగతిపై చర్చించారు. తొలి దశలో దాదాపు 60 వేల కోట్ల రూపాయలతో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చారు. వివిధ దశల్లో ఉన్న అనుమతులు, భూ సేకరణ వంటి వాటిపై చర్చించారు. ఫిబ్రవరి 15 తేదీలోగా అన్ని అనుమతులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రముఖ హాస్పిటాలిటీ సంస్థ తమారా లీజర్ సీఈవో సృష్టి సిబులాల్ తో కూడా చంద్రబాబు సమావేశమయ్యారు. పర్యాటక రంగ ప్రాజెక్టులకు సంబంధించి చర్చించారు. ప్రధానంగా పోలవరం నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలోనూ.. కోనసీమ, గండికోట,, అరకు, లంబసింగి వంటి ప్రాంతాల్లో పర్యాటక ప్రాజెక్టుల ఏర్పాటుకు చర్చించారు. దీనిపై తమారా లీజర్ సమస్త సానుకూలంగా స్పందించింది. ఎకో టూరిజం ప్రాజెక్టుల ఏర్పాటుకు ఆసక్తిగా ఉన్నామని చెప్పింది.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## పవన్ లో రెండో కోణం



**విజయవాడ, జనవరి 23, పెన్ పవర్:** తనను నమ్ముకున్న వారి కోసం పవన్ కళ్యాణ్ఎంత దాకైనా ముందుకు వెళ్తారు. అధికారంలో ఉన్నా.. లేకపోయినా.. ఆయన తీరు ఒకేలా ఉంటుంది. అయితే తాజాగా ఆయన పార్టీ కోసం పని చేసే వారిని గుర్తు పెట్టుకొని మరి కలుస్తున్నారు. డిప్యూటీ సీఎం గానే సాదాసీదాగా వెళ్తూ కలుస్తున్నారు. మొన్నటికి మొన్న ఇప్పటం గ్రామంలో సరస్వతమ్మను కలిశారు. ఇప్పుడు తాజాగా కృష్ణాజిల్లాలోని కృత్తివెన్ను గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త చందు వీర వెంకట వసంత రాయులు కుటుంబాన్ని కలిశారు. వారి కష్టాలను తెలుసుకున్నారు. వారికి కొంత మొత్తంలో ఆర్థిక సాయం చేయడమే కాకుండా.. ప్రభుత్వం తరఫున కూడా భరోసా కల్పించారు. పవన్ చర్యలు ఇప్పుడు ఆకట్టుకుంటున్నాయి. సొంత పార్టీ శ్రేణులు గుర్తించుకుంటున్నాయి.జనసేన ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ ప్లీనరీ నిర్వహించుకునేందుకు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డు తగిలింది. వారికి సరైన వేదిక కూడా దొరకనివ్వలేదు. ఈ క్రమంలో ఇప్పటం గ్రామస్తులు ముందుకు వచ్చి ప్లీనరీ నిర్వహణకు అవసరమైన భూమిని అందించారు. అక్కడ ప్లీనరీ సక్సెస్ అయ్యింది. దానిని మనసులో పెట్టుకొని రోడ్డు విస్తరణ పేరుతో ఇప్పటం గ్రామస్తులను అప్పటి వైసిపి ప్రభుత్వం ఇబ్బంది పెట్టింది. ఆ సమయంలో గ్రామస్తులను పరామర్శించారు పవన్. ఈ క్రమంలో గ్రామానికి చెందిన సరస్వతమ్మ అధికారంలోకి వస్తే పవన్ కళ్యాణ్ ను కలవాలని కోరింది. ఆమె కోరిక మేరకు ఇటీవల పవన్ కళ్యాణ్ ఆ గ్రామానికి వెళ్లారు. సరస్వతమ్మను కలిశారు.తాజాగా కృతివెన్ను గ్రామానికి వెళ్లారు పవన్ కళ్యాణ్. చందు వీర వెంకట వసంత రాజులు అనే వ్యక్తి జనసేన లో చాలా యాక్టివ్ గా ఉండేవారు. జనసేన అధికారంలోకి రావాలని పూజలు కూడా చేసేవారు. అప్పట్లో ఫేమస్ అయ్యారు కూడా. అయితే ఇటీవల ఆయన రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. జనసేన సభ్యత్వం ఉండడంతో బీమాకు సంబంధించిన పరిహారం దక్కింది. అయితే ఆయనలో అభ్యుదయ భావాలు అధికం. ఆయన చనిపోయినప్పటికీ కుటుంబ సభ్యులు అవయవ దానానికి ముందుకు వచ్చారు. రాయులు ఆరుగురికి అవయవ దానం చేశారు. ఈ విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ తానే స్వయంగా ఆ కుటుంబాన్ని పరామర్శిస్తానని చెప్పారు. తన పర్యటనను గోప్యంగా ఉంచారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వం తరఫున సాయం కూడా చేశారు. ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇస్తానని కూడా హామీ ఇచ్చారు. అయితే గోప్యంగా ఉంచినా వేలాదిమంది అభిమానులు తరలివచ్చారు. అయితే పవన్ చర్యలు సామాన్యులను సైతం ఆకట్టుకుంటున్నాయి.

## వేటుకు వేళాయెరా...

**విజయవాడ, జనవరి 23, పెన్ పవర్:** ఏపీ అసెంబ్లీలో ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హాజరుపై స్పీకర్, డిప్యూటీ స్పీకర్లు అనుసరిస్తున్న వ్యూహం రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులకు కారణం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. సభకు హాజరుకాకుండా ప్రజాధనాన్ని జీతభత్యాల రూపంలో తీసుకోవడం నైతికంగా తప్పని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలోనే నో వర్క్ – నో పే అనే నినాదాన్ని స్పీకర్ గట్టిగా వినిపిస్తున్నారు. సభకు రాకుండానే హాజరు పట్టికలో సంతకాలు చేసినట్లు వస్తున్న ఆరోపణలపై ఎథిక్స్ కమిటీ విచారణ జరుపుతుండటం చూస్తుంటే, వైసీపీ ఎమ్మెల్యేలను ఇరుకున పెట్టడానికి ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ఉన్నట్లు కనిపిస్తోంది.రాజ్యాంగ నిబంధనల ప్రకారం.. ఒక సభ్యుడు వరుసగా 60 పని దినాల పాటు సభాపతి అనుమతి లేకుండా సమావేశాలకు గైర్హాజరైతే, ఆ స్థానాన్ని ఖాళీగా ప్రకటించే అధికారం స్పీకర్‌కు ఉంటుంది. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు పదేపదే ఈ '60 రోజుల నిబంధన'ను గుర్తు చేయడం వెనుక వ్యూహాత్మక ఆలోచన కనిపిస్తోంది. వచ్చే అసెంబ్లీ సమావేశాల నాటికి ఈ గడువు ముగిసే ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడం ద్వారా, ప్రతిపక్షానికి కోలుకోలేని దెబ్బ తీయాలని కూటమి ప్రభుత్వం భావిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.సాధారణంగా ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తే ప్రజల్లో సానుభూతి వచ్చే అవకాశం ఉంటుంది. అయితే, ఇక్కడ ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగం, రాజ్యాంగ ఉల్లంఘన అనే రెండు అంశాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తోంది. సభకు రాకుండా జీతాలు తీసుకోవడం ప్రజలను మోసం చేయడమేనని, ఓట్లేసిన ప్రజల సమస్యలను సభలో వినిపించకపోవడం రాజ్యాంగ ద్రోహమని ప్రచారం చేయడం ద్వారా ప్రజా వ్యతిరేకత రాకుండా జాగ్రత్త పడుతోంది. ప్రజల్లో ఈ అంశంపై చర్చ మొదలైతే, అనర్హత వేటును ప్రజలే సమర్థిస్తారనేది ప్రభుత్వ అంచనా. ఎథిక్స్ కమిటీ విచారణ ఈ ప్రక్రియలో అత్యంత కీలకంగా మారింది. కొందరు ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకపోయినా, వారి పేరుతో సంతకాలు ఎలా జరిగాయనే అంశంపై ఫోరెన్సిక్ విచారణకు కూడా వెనుకాడబోమని ప్రభుత్వం సంకేతాలిస్తోంది. ఒకవేళ దొంగ సంతకాలు జరిగినట్లు నిరూపితమైతే, అది కేవలం అనర్హతకే పరిమితం కాకుండా క్రిమినల్ చర్యలకు కూడా దారి తీయవచ్చు. ఇది వైసీపీ ఎమ్మెల్యేలను నైతికంగా ఆత్మరక్షణలో పడేసే అవకాశం ఉంది.వైసీపీ కూడా ఈ పరిణామాలను గమనిస్తూనే ఉంది. ప్రభుత్వం వేటు వేసే వరకు వేచి చూడటం కంటే, వ్యూహాత్మకంగా రాజీనామాలు చేసి మళ్ళీ ప్రజా క్షేత్రంలోకి వెళ్లడం మేలని ఆ పార్టీలోని కొందరు నేతలు భావిస్తున్నారు. అయితే, అనర్హత వేటు పడితే దాన్ని కోర్టుల్లో సవాలు చేసే వెసులుబాటు ఉంటుంది కానీ, ప్రజల దృష్టిలో మాత్రం ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది. అందుకే ప్రభుత్వం చాలా తెలివిగా రాజ్యాంగబద్ధత అనే అస్త్రాన్ని ప్రయోగిస్తోంది. వచ్చే అసెంబ్లీ సమావేశాలు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక కీలక మలుపు కానున్నాయి. స్పీకర్ కార్యాలయం నుండి వెలువడే నిర్ణయాలు రాష్ట్రంలో కొన్ని నియోజకవర్గాలకు ఉపఎన్నికలను అనివార్యం చేసేలా కనిపిస్తున్నాయి. ప్రజా సమస్యలపై పోరాడటానికి సభను వేదికగా చేసుకోని పక్షంలో, రాజ్యాంగం కల్పించిన అధికారాలను ఉపయోగించి గట్టి నిర్ణయాలు తీసుకోవడానికి ప్రభుత్వం ఏమాత్రం వెనకాడబోమని స్పష్టం చేస్తోంది.

# బాలికా దినోత్సవం వెలుగులు నింపేనా!

జాతీయ బాలికా దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 24న నిర్వహించబడుతుంది. సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై ఈ బాలికా దినోత్సవం రోజున అవగాహన కల్పిస్తారు. బాలికలపట్ల వివక్ష, అసమానత, చిన్నచూపు, లైంగిక వేదింపులు, అత్యాచారాల నుండి రక్షించడానికి కుటుంబం, మిత్రులు, సమాజం సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా వుంది. ఆడపిల్ల అనగానే సమాజంలో చిన్నచూపు చూస్తున్నారు. అంతేకాకుండా కడుపులో బిడ్డ ఆడపిల్ల అని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారు. పుట్టిన తరువాత అనేక ఆంక్షలు విధిస్తున్నారు. వాటిని నిర్మూలించి ఆడపిల్లలపై ప్రత్యేక దృష్టిసారించే దిశగా భారత ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్మెంట్ మిషన్' పేరుతో ఒక కార్యక్రమం రూపొందించింది. అందులో భాగంగా 2008లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంతో జాతీయ బాలికా దినోత్సవంను ప్రారంభించడం జరిగింది.సమాజంలో బాలికలు ఎదుర్కొన్న సమస్యలు గురించి ప్రజలలో అవగాహన పెంచడానికి జరుపు కుంటారు. బాలిక శిశువు గురించి అసమానత్వం, విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, గౌరవం, బాల్య వివాహాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. బాలికల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్‌మెంట్ మిషన్' పేరుతో ఓ కార్యక్రమం తెచ్చింది. బాలికల సంపూర్ణ ఎదుగుదల కోసం రకరకాల సదుపాయాలు కల్పిస్తోంది. వాటిలో భాగమే జాతీయ బాలికా దినోత్సవం. 2008 నుంచీ దీన్ని ఏటా నిర్వహిస్తోంది. సమాజంలో బాలికల సంరక్షణ, వాళ్ల హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల అంశాలపై ఈ రోజున అవగాహన కల్పిస్తోంది. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రధాని అయ్యాక... "బేటీ బచావో బేటీ పడావో" స్కీం తెచ్చారు. తద్వారా బాలికల చదువు, పెంపకంపై మరిన్ని జాగ్రత్తలు తీసుకునేలా చేస్తున్నారు. సమాజంలో మహిళల హోదాను ప్రోత్సహించటానికి జరుపు కుంటారు. బాలికలు సాధారణంగా వారి జీవితంలో ఎదుర్కొనే వివిధ రకాల సాంఘిక వివక్ష, లైంగిక దోపిడీని నివారించడం అత్యవసరం. సమాజంలో మహిళల ప్రాధాన్యత, భాగస్వామ్యం గురించి అవగాహన పెంచడానికి, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, వివిధ రాజకీయ, సామాజిక, స్వచ్ఛంద సంస్థలు బాధ్యులు, సమాన విద్య, ప్రాథమిక స్వేచ్ఛ కోసం వివిధ కార్యక్రమాల ద్వారా వివరించడం జరుగుతుంది.బాలికల కంటే అబ్బాయిలకే ఎక్కువ ప్రాధాన్యత అధికంగా ఇవ్వడం సర్వత్రా వ్యక్తమవు తున్నది. ఇటీవల కాలంలో ఆడపిల్లగా పుట్టడం, పుట్టినా సురక్షితంగా మనుగడ సాగించడమే దుర్భరమైన దురవస్థ ఉంది. చైనా మొదలు అమెరికాతో సహా ఆధునికత వైపు అడుగులు వేస్తున్న భారత్‌లోనూ అమ్మాయిలపట్ల వివక్ష ఉంటుందని గ్లోబల్ ఎర్లీ అడల్సెంట్ స్టడీ పేరిట నిర్వహించిన ఒక అధ్యయనంలో భాగంగా... అమ్మాయిలు పదహారేళ్ల వయసుకు చేరుకున్నప్పటికీ మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తేలింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, జాన్‌హాఫ్‌కిన్స్ బ్లూమ్ బెర్గ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కిడ్స్ సంయుక్తంగా 15 దేశాల్లో నిర్వహించిన సర్వేలో అమ్మాయిలు శారీరకంగా బలహీనులనే విషయం... చిన్న వయసులోనే ముద్ర పడేలా చేయడంలో తల్లిదండ్రులు, బంధువులు, మిత్రులు, టీచర్లు కీలకపాత్ర పోషిస్తున్నట్టు తేలింది. చిన్నారులపై లైంగిక వేధింపులు నేడు మహిళా సంఘాలు, ప్రభుత్వ యంత్రాంగం నిత్యం ఎన్నో చర్యలు తీసుకుంటున్నా మైనర్లపై అత్యాచారాలు ఆగడంలేదు. సమాజంలో అమ్మాయిలు, మహిళలకు రక్షణ కరువ వుతున్నది. ఎంతోమంది ఆడ పిల్లలు ఈ లోకంలో అడుగుపెట్టక ముందే బలవంతపు మరణాలకు బలవు తున్నారు. ఆధునిక పరిజ్ఞానం ఎంత పెరిగినా మానవతా విలువలు మాత్రం పెరగడం లేదు. దానికి నిదర్శనం భ్రూణ హత్యలు. గర్భస్త శిశువుల లింగ నిర్ధారణను నిషేధించి తద్వారా ఆడపిల్లల భ్రూణ హత్యలు నివారణ కోసం 1994లోనే చట్టం తెచ్చినా అది ఏనాడూ పకడ్బందీగా అమలైన జాడలు లేవు. దేశంలో నానాటికీ అడపిల్లల సంఖ్య తగ్గిపోతూ, కొనసాగితే చాలా సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందనేది కాదన లేని వాస్తవం. ఇదే కాక ప్రపంచంలో జరుగుతున్న బాల్య వివాహాల్లో 40% పైగా భారతదేశం లోనే జరుగుతున్నాయని ఇటీవలే యూనిసెఫ్ గణాంకాలను వెల్లడించింది. బాలికల ఉన్నత విద్య మరో సమస్యగా మారింది, ఇప్పటికి అధిక రాష్ట్రాల్లో 40%నికి పైగా పదో తరగతి కంటే ముందే బడి మాని వేస్తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని కార్యక్రమాలు చేసినా ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా, ఉన్నత విద్యలో డ్రాపౌట్స్ తగ్గడంలేదు. బాల్య వివాహం కారణంగా రాష్ట్రంలోని 28 శాతం మంది బాలికలకు పద్దెనిమిది సంవత్సరంలోపే వివాహాలు చేస్తున్నారు. యునెస్కో వెలువరించిన ప్రపంచ విద్య నివేదిక ప్రకారం భారత దేశంలో వయోజన నిరక్షరాస్యులలో మహిళలు 68 శాతం వున్నారు. పంతొమ్మిది ఏళ్లు నిండక ముందే దాంపత్య జీవితంలో అడుగు పెడుతున్నారు. బాలికల సంఖ్య 41 శాతం అని జనగణనలో తేలింది. బాల్య వివాహాలు, పాఠశాలలు చేరువ, అందుబాటులో పూర్తి స్థాయిలో లేకపోవడం, బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్ల కొరత, లైంగిక విచక్షణ వంటి సమస్యలు భారతావనిలో బాలిక విద్యకు శాపంగా పరిణ మించింది. పోషకాహార లోపం కారణంగా రక్తహీనతతో బాధపడుతున్న బాలికల సంఖ్య దేశంలో దాదాపు డెబ్బై శాతం అన్న అంచనాలు తీవ్రంగా కలవర పరుస్తున్నాయి. మహిళా కార్మిక శక్తి, వారి ఆదాయం, అక్షరాస్యత స్థాయి, జననాల విషయం, తదితర అంశాల్లో అధమస్థాయిలో వున్న 20 దేశాల్లో మన దేశం ఒకటి కావడం ఆందోళనకర అంశం. మహిళలు పురుషులకన్నా ఎందులోనూ తక్కువ కాదు. ఆడపిల్లలు ప్రతి రంగంలో, చదువులో మొదలుకుని ఆటల దాకా, రాణిస్తున్నారు. పురుషులతో పోటీ పడుతున్నా

రు. బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలియ చేయడమే కాకుండా, ఆ సమస్యలు పరిష్కరించ బడినప్పుడు జరిగే పరిణామాల గురించి కూడా అవగాహన పెంచడానికి ఈ దినోత్సవం ఉపయోగ పడుతున్నది. ఆడపిల్లలకి తప్పనిసరి అవసరమైన భద్రత, సాంకేతిక విజ్ఞానాన్ని సేవల్ని అందుబాటులో వుంచాలి. బాలికలను విద్యావంతులను చేసి, బాల్య వివాహాలు తగ్గించడంలో, విద్యను అభ్యసించిన బాలికలు అధిక వేతనాలతో ఉద్యోగాలు పొందడంలో మార్గదర్శకంగా నిలవడం ద్వారా మహిళత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కూడా సహాయ పడు తున్నది. ప్రపంచ వ్యాప్తంగా బాల్య వివాహాల్లో నలభై శాతంకి పైగా భారత్‌లోనే జరుగుతున్నాయన్న చేదు నిజాన్ని యునిసెఫ్ స్పష్టం చేసింది.సమాజంలో చైతన్యం నింపాలంటే ముందు మహిళ జాగృతం కావాలి. స్త్రీ కళ్లు తెరిస్తే కుటుంబం, దానితో పాటు గ్రామం, రాష్ట్రం, దేశం పురోగతి బాట పడతాయి' అని భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ గతంలో చేసిన వ్యాఖ్యలు గుర్తుంచు కోవాలి. కౌమారదశలో ఆడపిల్లలు, యువతులు ఎదుర్కొనే వివిధ రకాల హింసను అంతం చేయాలి. బాలికలు వారి చట్టపరమైన హక్కులు మరియు జీవిత వాస్తవాలను గురించి తెలుసు కోవాలి. వారు మంచి విద్య, పోషణ, ఆరోగ్య సంరక్షణ హక్కులను కలిగి ఉంటారని అవగాహన కల్పించాలి. గృహ హింస చట్టం 2009, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ 2006 నిషేధించడం మరియు కట్న నిషేధ చట్టం 2006 వంటి చట్టాల గురించి వారి సరైన హక్కులు పొందడానికి మరియు జీవితంలో అన్ని సవాళ్లను ఎదురుకొని ముందుకు వెళ్ళాలి.

# పాదయాత్ర 2.0 పైనే ఆశలు

**కడప, గుంటూరు, జనవరి 23, పెన్ పవర్:** ఏపీలో ఎన్నికలకు ఇంకా మూడున్నరేళ్ల టైమ్ ఉంది. కానీ రాబోయే ఎన్నికలపై ఇప్పటి నుంచే చర్చ జరుగుతోంది. కూటమి లాంగ్ లీవ్ అని చంద్రబాబు, పవన్ అంటున్నారు. ఆ ముగ్గురిది ఫెవికోల్ బంధమని వైసీపీ కూడా చెప్తోంది. ఫ్యాన్ పార్టీ మాత్రం అధినేత మీదే భరోసా పెట్టి ముందుకెళ్తోంది. జగన్ పాదయాత్ర చేస్తారు..తిరిగి అధికారంలోకి వస్తామంటూ ధీమాగా ఉన్నారు వైసీపీ లీడర్లు. ఈ సారి జగన్ చేయబోయే పాదయాత్ర నెక్స్ట్ లెవల్‌లో ఉంటుందని అంటున్నారు. ఏపీ మొత్తాన్ని కవర్ చేసేలా..2019కి ముందు చేపట్టిన పాదయాత్రకు మించి రూట్ మ్యాప్ రెడీ చేస్తున్నామని చెప్పుకొస్తున్నారు. జగన్ కూడా ఎన్నికలకు ఏడాదిన్నర ముందు పాదయాత్ర చేస్తానని..ఎన్నికల వరకు జనంలోని ఉంటానని ప్రకటించేశారు.ఎలక్షన్స్‌కు ముందు చేయబోయే పాదయాత్రపై జగన్ ఇప్పుడెందుకు ప్రకటన చేసినట్లు అన్న చర్చ జరుగుతోంది. మళ్లీ వైసీపీనే పవర్‌లోకి వస్తుందని..క్యాడర్, లీడర్లకు ధైర్యం నూరిపోస్తున్న అధినేత..కావాలనే పాదయాత్రపై హింట్ ఇచ్చినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. సేమ్‌టైమ్ అటు క్రెడిట్ వార్‌లోనూ ఓ అడుగు ముందుండే ప్రయత్నం చేస్తున్నారు జగన్. విశాఖ గూగుల్ డేటా సెంటర్ నుంచి లేటెస్ట్‌గా భూసర్వే దాకా అంతా తానే చేశానని..కానీ సీఎం చంద్రబాబు క్రెడిట్ చోరీ చేస్తున్నారంటూ చెప్పుకుంటూ వస్తున్నారు.పాదయాత్రలకు తెలుగు స్టేట్స్ పెట్టింది పేరు. పాదయాత్రలు చేసి ఎంతో మంది అధికారంలోకి వచ్చారు. 2003లో అప్పటి ఉమ్మడి ఏపీ పీసీసీ ప్రెసిడెంట్ హోదాలో వైఎస్సార్ భారీ పాదయాత్ర చేసి..2004లో ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చారు. ఇదిలా ఉంటే పాదయాత్ర సెంటిమెంట్ తెలుగు నాట పవర్ ఫుల్ అని.. ఆ తర్వాత పాదయాత్ర చేసిన నాయకులు నిరూపించారు. 2013 అక్టోబర్‌లో టీడీపీ అధినేత చంద్రబాబు పాదయాత్ర చేసి..2014లో ఏపీలో సీఎం అయ్యారు. ఇక 2017లో నాటి ఏపీ విపక్ష నేత వైఎస్ జగన్ ఏకంగా 3500 కిలోమీటర్లపైన పాదయాత్ర చేపట్టి 2019 ఎన్నికల్లో బంపర్ విక్టరీ కొట్టి సీఎం అయ్యారు.2023 జనవరిలో యువ నేత లోకేష్ పాదయాత్ర చేపట్టి..కూటమి బంపర్ విక్టరీకి తనవంతు తోడ్పాటు అందించారు. ఇలా రెండు దశాబ్దాలకు పైగా ఏపీ పాలిటిక్స్‌లో పాపులర్ అయిన పాదయాత్రలతో నేతలు కాళ్లు అరిగేలా పవర్‌లోకి వచ్చారు. ఇప్పుడు మళ్ళీ జగన్ వంతు వచ్చింది. లేటెస్ట్‌గా నేతల సమావేశంలో మాట్లాడుతూ మరో ఏడాదిన్నరలో



పాదయాత్ర చేపడతానని ప్రకటించారు.పాదయాత్ర 2.ా జగన్‌ను తిరిగి పవర్‌లోకి తెస్తుందా లేదా అన్నదే అతిపెద్ద చర్చ. తెలుగు రాజకీయాల్లో ఒకసారి పాదయాత్ర చేసిన వారు మరోసారి పాదయాత్ర చేపట్టలేదు. రెండోసారి పాదయాత్ర అనేది జగన్‌తోనే మొదలయ్యే అవకాశం ఉంది. వైఎస్సార్ కానీ చంద్రబాబు కానీ ఒకేసారి పాదయాత్ర చేశారు. లోకేష్ కూడా ఆ లోటు తీర్చుకున్నారు. అయితే మొదటిసారి పాదయాత్ర చేస్తే ఆ క్రేజ్, హైప్ ఒక లెవెల్‌లో ఉంటుంది. రాజకీయాల్లోకి కొత్తగా వచ్చిన వారు..అప్పటివరకు అధికారం చేపట్టకుండా ప్రతిపక్షంలో ఉన్నవారు పాదయాత్ర చేస్తే ఆ మ్యాజిక్కే వేరేగా ఉంటుంది.జగన్ విషయానికి వస్తే ఐదేళ్లు పాటు సీఎంగా పనిచేశారు. ఆయన పాలన ఏమిటో ప్రజలు చూశారు. వైసీపీ హయాంలో తీసుకున్న పలు నిర్ణయాలే 2024లో జగన్ ఓటమికి కారణమయ్యాయన్న టాక్ ఉంది. మరి ఈసారి ప్రజల్లోకి వెళ్లి జనాలకు జగన్ ఏం చెప్తారు? జనాలను ఎలా అట్రాక్ట్ చేయబోతున్నారు? వైసీపీ హయాంలో తీసుకున్న నిర్ణయాలపై ప్రజలు ప్రశ్నిస్తే జగన్ ఎలా రియాక్ట్ అవుతారు? అనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది. గతానికి మించి కొత్త హామీలు ఇవ్వాలి. స్పీచ్ దగ్గర నుంచి బాడీ లాంగ్వేజ్ దాకా అన్నీ మార్చేయాలి. తీరా ఎన్ని చేసినా ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై అనుకున్న స్థాయిలో వ్యతిరేకత రాకపోతే మాత్రం జగన్ అంచనాలు తలకిందులు అయ్యే ప్రమాదం ఉంది.

ఇలాంటి సవాళ్ల నేపథ్యంలో జగన్ పాదయాత్ర విజయతీరాలకు చేరుస్తుందా అనేది ఆసక్తికరంగా మారింది.ఒకవేళ జగన్ పాదయాత్ర చేస్తే పొలిటికల్ సినారియో ఎలా ఉంటుందనేది బిగ్ డిబేట్‌గా ఉంది. 2019 ఎన్నికలే ఎజెండాగా ఆయన చేసిన పాదయాత్రకు అప్పట్లో ప్రజల మద్దతు బానే లభించింది. ఇప్పుడు కూడా అలాగే ప్రజల్లోకి వెళ్లి పబ్లిక్ పల్స్ తెలుసుకోవాలనే ఉద్దేశంతో జగన్ ఉండొచ్చు. కానీ జగన్ 2019 ఎన్నికలకు ముందు జగన్ పాదయాత్ర చేసినప్పుడు ఉన్న పరిస్థితులు వేరు. ఇప్పుడున్న పొలిటికల్ సిచ్యువేషన్స్ ఇంకా వేరు. 2014లో జగన్ ఓడిపోయారనే సింపతీ 2019 ఎన్నికల్లో ఆయనకు కలిసి వచ్చింది.పవర్‌లోకి వస్తే నవరత్నాలు ఇస్తామని చెప్పి..రాజన్న రాజ్యం తీసుకొస్తామన్న నమ్మకం కలిగించడంలో అప్పుడు సక్సెస్ అయ్యారు. పైగా ఆ నాటి ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ సెపరేట్‌గా పోటీ చేశాయి. ఓట్లు చీలిపోయి జగన్‌కు కలిసి వచ్చింది. 2024లో కూడా జగన్ ఆ మూడు పార్టీలు కలవకూడదని కోరుకున్నారు. కానీ ఏదైతే జరగొద్దని జగన్ అనుకున్నారో అదే జరిగింది. కూటమిగా ఏర్పడి పోటీ చేసి పవర్‌లోకి వచ్చాయి

ఆ మూడు పార్టీలు.రాబోయే ఎన్నికల్లో కూడా ఆ ముగ్గురు కలిసే పోటీ చేస్తామంటున్నారు. ఆ మూడు పార్టీల మాటలు, చేతలు కూడా అదే డైరెక్షన్‌లోనే ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో..2018లో జగన్ చేసిన పాదయాత్రతో పోలిస్తే.. రాబోయే రోజుల్లో చేయబోయే పాదయాత్ర ఎంతవరకు సక్సెస్ అవుతుందనేదే డిస్కషన్ పాయింట్. జగన్ పాదయాత్ర చేస్తే చంద్రబాబు సర్కార్‌పై దుమ్మెత్తిపోయడం తప్ప కొత్తగా చెప్పేదేం లేదంటున్నారు టీడీపీ నేతలు. ఇప్పటికే ప్రజలు వైసీపీ పాలనను చూశారని..జగన్ కొత్తగా చెప్పేదేమి లేదని..ప్రజలు ఆయనను నమ్మే పరిస్థితి కూడా లేదంటున్నారు. ఏది ఏమైనా ఫస్ట్ టైమ్ జగన్ వేసిన బాణం గురి తగిలింది. రెండోసారి కూడా తగిలితే రికార్డు బ్రేక్ అవుతుంది. మరి జగన్ పాదయాత్ర 2.ా ఎంత వరకు సక్సెస్ అవుతుందో చూడాలంటే వేచి చూడాల్సిందే.

# రీప్లేస్ మెంట్ కష్టమే.. అక్షర్ పటేల్ గాయంతో టీమిండియాకు కొత్త సమస్య



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియా, న్యూజిలాండ్ జట్ల మధ్య మరి కొన్ని గంటల్లో రెండో టీ20 ప్రారంభం కానుంది. శుక్రవారం (జనవరి 23) రాయ్‌పూర్ వేదికగా షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియం మ్యాచ్ కు ఆతిధ్యమిస్తుంది. 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ లో తొలి టీ20 మ్యాచ్ లో గెలిచిన టీమిండియా ప్రస్తుతం 1-0 ఆధిక్యంలో నిలిచింది. ఫస్ట్ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ మెరుపు బ్యాటింగ్‌తో గ్రాండ్ విక్టరీ అందుకున్న సూర్యకుమార్ సేన అదే జోరును రాయ్‌పూర్‌లోనూ కొనసాగించి సిరీస్‌లో 20తో ముందంజ వేయాలని చూస్తోంది. మరోవైపు ఇండియాకు ఎలాగైనా షాక్ ఇవ్వాలని న్యూజిలాండ్ బరిలోకి దిగుతోంది. రెండో వన్డేకు ముందు భారత జట్టుకు ఊహించని సమస్య వచ్చి చేరింది. టీమిండియా ఆల్ రౌండర్.. వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్ రెండో టీ20 ఆడడం అనుమానంగా మారింది. తొలి వన్డేలో బౌలింగ్ వేస్తున్నప్పుడు రిటర్న్ క్యాచ్ అందుకునే క్రమంలో అక్షర్ గాయపడ్డాడు. గాయం కావడంతో ఓవర్ మధ్యలోనే గ్రౌండ్ వదిలి వెళ్ళిపోయాడు. దీంతో మిగిలిన ఓవర్ ను అభిషేక్ శర్మ పూర్తి చేశాడు. రెండో టీ20కి అక్షర్ అందుబాటులో లేకపోతే అతని రీప్లేస్ మెంట్ కష్టంగా మారుతుంది. కుల్దీప్ యాదవ్ జట్టులోకి వస్తే బ్యాటింగ్ డెప్త్ తగ్గుతుంది. ఒకవేళ హర్షిత్ రానాకు అవకాశం ఇస్తే జట్టులో వరుణ్ చక్రవర్తి ఒక్కడే స్పిన్నర్ గా ఉంటాడు. దీంతో ఇప్పుడు అక్షర్ ను రీప్లేస్ చేయడం పెద్ద సవాలుగా మారింది.

**చాశ్రీంశీ =ఘ్ుఽ :బ్రౌూ లో గుజరాత్ గెలుపు బాట**

బ్యాటింగ్ డెప్త్ తగ్గినా స్పిన్ అవసరం కావడంతో రెండో టీ20లో కుల్దీప్ కు ఛాన్స్ దక్కొచ్చు. ఈ ఒక్క మార్పుతోనే టీమిండియా బరిలోకి దిగే అవకాశం ఉంది. అభిషేక్ శర్మతో పాటు సంజు శాంసన్ ఇన్నింగ్స్ ను ఆరంభించనున్నారు. బ్యాకప్ వికెట్ కీపర్ ఇషాన్ కిషాన్ మూడో స్థానంలో ఆడతాడు. నాలుగో స్థానంలో కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ బ్యాటింగ్ కు వస్తాడు. ఐదో స్థానంలో ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య స్థానానికి ఎలాంటి ఢోఖా లేదు. ఆరో స్థానంలో రింకూ సింగ్.. ఏడో స్థానంలో శివమ్ దూబే ఆడతారు. ఎనిమిదో స్థానంలో వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్ ఫిట్ గా లేకపోతే కుల్దీప్ జట్టులోకి రానున్నాడు. వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా,అర్షదీప్ సింగ్ స్పెషలిస్ట్ బౌలర్లుగా కొనసాగుతారు.

# 14వ స్థానంలో ఉన్న స్కాట్లాండ్ వరల్డ్ కప్‌కు క్వాలిఫై.. కారణమిదే!




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియా, శ్రీలంక సంయుక్తంగా అతిథ్యమిస్తోన్న 2026 టీ20 వరల్డ్ కప్ ఆడకూడదని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నిర్ణయించుకుంది. దీంతో టీ20 వరల్డ్ కప్ టోర్నీలో బంగ్లా ఆడుతుందా.. లేదా..? అని గత కొద్దిరోజులుగా నెలకొన్న సందిగ్ధానికి తెరపడింది. టోర్నీ నుంచి బంగ్లా వైదొలగడంతో ఆ జట్టు స్థానంలో మరో టీమ్‌ను ఐసీసీ భర్తీ చేయనుంది. బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్ రావడం దాదాపు ఖరారైంది. అయితే స్కాట్లాండ్ వరల్డ్ ర్యాంకింగ్స్ లో 14 వ స్థానంలో ఉంది. అలాంటి జట్టు వరల్డ్ కప్ కప్ కు అర్హత సాధిస్తుందా అనే అనుమానాలు ఉన్నాయి.

**టార్చ్ లైట్లు**

ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ లో స్కాట్లాండ్ ప్రస్తుతం 14వ స్థానంలో ఉంది. రిచీ బెర్రింగ్టన్ కెప్టెన్సీలోని స్కాట్లాండ్ యూరోపియన్ క్వాలిఫయర్స్ ద్వారా టీ20 ప్రపంచ కప్‌కు అర్హత సాధించడంలో విఫలమయ్యారు, నెదర్లాండ్స్, ఇటలీ, జెర్సీల తర్వాత నాల్గవ స్థానంలో నిలిచారు. ఐసీసీ ర్యాంకింగ్స్ లో స్కాట్లాండ్ కంటే ముందున్న 13 జట్లు వరల్డ్ కప్ కు క్వాలిఫై అయ్యాయి. ఇండియా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్,న్యూజిలాండ్, సౌతాఫ్రికా, వెస్టిండీస్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్, ఐర్లాండ్,జింబాబ్వే, నెదర్లాండ్స్ టాప్ -13 లో ఉన్నాయి. దీంతో ఆ తర్వాత స్థానంలో స్కాట్లాండ్.. బంగ్లాదేశ్ కు రీప్లేస్ గా రానుంది.

**ఇండియాలో నాలుగు లీగ్ మ్యాచ్ లు:**

భారత్, శ్రీలంక ఆతిథ్య దేశాలుగా 2026, ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8వ తేదీ వరకు టీ20 వరల్డ్ కప్ జరగనుంది. టీ20 వరల్డ్ కప్ షెడ్యూల్ ప్రకారం ఇండియాలో బంగ్లాదేశ్ మొత్తం నాలుగు లీగ్ మ్యాచ్‌లు ఆడనుంది. మూడు కోల్‌కతాలో ఒకటి ముంబైలో జరగనుంది. ఫిబ్రవరి 7న వెస్టిండీస్, ఫిబ్రవరి 9న ఇటలీ, ఫిబ్రవరి 14న ఇంగ్లాండ్ తో కోల్‌కతాలో మ్యాచ్ లు ఆడనుంది. ఫిబ్రవరి 17న ముంబైలో నేపాల్‌తో మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఇప్పుడు బంగ్లాదేశ్ షెడ్యూల్ ను స్కాట్లాండ్ రీప్లేస్ చేయనుంది.

**అసలేం జరిగిందంటే..?**

ఇటీవల బంగ్లాదేశ్, ఇండియా మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు క్షీణించాయి. దీంతో వరల్డ్ కప్ లో బంగ్లాదేశ్ తాము ఆడబోయే మ్యాచ్ లను ఇండియా బయట తటస్థ వేదికలకు తరలించాలని బ్లంగా క్రికెట్ బోర్డు ఐసీసీని కోరింది. లేదంటే తమ జట్టును గ్రూప్‌సి నుంచి గ్రూప్‌బికి మార్చాలని మరో ప్రతిపాదన తీసుకొచ్చింది. అయితే.. ఇప్పటికే టోర్నీ షెడ్యూల్ ఫిక్స్ కావడంతో బీసీబీ అభ్యర్థనలను ఐసీసీ తిరస్కరించింది. ఇండియాలో ఆడాల్సిందేనని.. లేదంటే టోర్నీ నుంచి తప్పుకోవాలని ఐసీసీ అల్టిమేటం జారీ చేసింది. దీంతో ఇండియాలో ఆడేందుకు ఇష్టపడని బంగ్లాదేశ్ వరల్డ్ కప్ టోర్నీ నుంచి తప్పుకుంటున్నట్లు గురువారం (జనవరి 22) ప్రకటించింది.


**టీ20 వరల్డ్ కప్ కు అర్హత సాధించిన 20 జట్ల లిస్ట్ ఇదే:**

భారత్, శ్రీలంక, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, సౌతాఫ్రికా, ఆఫ్ఘనిస్థాన్, యూఎస్ఏ, వెస్టిండీస్, స్కాట్లాండ్, పాకిస్థాన్, న్యూజిలాండ్, ఐర్లాండ్, కెనడా, ఇటలీ, నెదర్లాండ్స్, జింబాబ్వే, నమీబియా, ఒమన్, నేపాల్, యూఏఈ

# పవర్‌ప్లేలో నా విధ్వంసానికి కారణం అదే.. నా దూకుడైన ఆటకు అతనే స్ఫూర్తి: అభిషేక్ శర్మ

- తన దూకుడుకు రోహిత్ శర్మే స్ఫూర్తి అని చెప్పిన అభిషేక్
- పవర్‌ప్లేలో జట్టుకు మెరుగైన ఆరంభాలు ఇవ్వాలనేదే తన టార్గెట్ అన్న యువ బ్యాటర్
- ప్రత్యర్థి బౌలర్లకు అనుగుణంగా ప్రత్యేకంగా ప్రాక్టీస్ చేస్తానని వెల్లడి
- టీ20 ప్రపంచకప్ కోసం పక్కా ప్రణాళికతో ఉన్నట్లు స్పష్టీకరణ

**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ తన దూకుడైన ఆటతీరు వెనుక ఉన్న స్ఫూర్తి ఎవరో చెప్పాడు. భారత జట్టు మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ అడుగుజాడల్లోనే తాను నడుస్తున్నానని, పవర్‌ప్లేలో జట్టుకు మెరుగైన ఆరంభాలు ఇవ్వడమే తన లక్ష్యమని స్పష్టం చేశాడు. ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్ నేపథ్యంలో తన సన్నద్ధతపై అభిషేక్ మాట్లాడాడు.“రోహిత్ భాయ్ దేశం కోసం ఎంతో చేశాడు. ముఖ్యంగా పవర్‌ప్లేలో అతను ఇచ్చే ఆరంభాలు అద్భుతం. నేను జట్టులోకి వచ్చినప్పుడు కోచ్, కెప్టెన్ కూడా నా నుంచి అదే ఆశించారు. తొలి బంతి నుంచే దూకుడుగా ఆడటం నా శైలికి సరిగ్గా సరిపోతుంది. అందుకే రోహిత్ అడుగుజాడల్లో నడుస్తూ, జట్టు కోసం రాణించడం సంతోషంగా ఉంది“ అని జియోస్టార్‌తో మాట్లాడుతూ అభిషేక్ తెలిపాడు. మొన్న న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టీ20లో అభిషేక్ 84 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన విషయం తెలిసిందే.ప్రత్యర్థి జట్లలోని బౌలర్లను ఎదుర్కోవడానికి ప్రత్యేకంగా ప్రాక్టీస్ చేస్తానని అభిషేక్ వివరించాడు.



“సిరీస్‌కు ముందు సమయం దొరికితే, నేను ఎదుర్కోబోయే బౌలర్లను దృష్టిలో ఉంచుకుని సాధన చేస్తాను. ప్రపంచకప్‌లో బౌలర్లు నాకు అంత సులువుగా పరుగులు ఇవ్వరని తెలుసు. అందుకే దానికి తగ్గట్టుగా సిద్ధమవుతున్నాను“ అని పేర్కొన్నాడు. బ్యాటింగ్‌లో మెరుగైన ఫలితాల కోసం తన బ్యాక్‌లిఫ్ట్‌లో చిన్న మార్పు చేసుకున్నానని, దీనివల్ల బంతిని ఎదుర్కోవడం మరింత సులభమైందని అభిషేక్ చెప్పాడు.

**రోజ్ సర్దానా ఆధునిక గ్లామర్‌ను నిశ్శబ్ద చక్కదనంతో పునర్నిర్వ చించింది**



# ‘పుష్ప 3‘ కోసం స్పెషల్ ఆఫీస్!

‘పుష్ప‘ ఫ్రాంచైజీ నుంచి ‘పుష్ప : ది ర్యాంపేజ్‘ కోసం ప్రేక్షకుల్లో అప్పుడే ఆసక్తి మొదలైపోయింది. హీరో అల్లు అర్జున్-దర్శకుడు సుకుమార్ వేర్వేరు ప్రాజెక్ట్ లతో బిజీగా ఉన్నా? ‘పుష్ప 3‘ మాత్రం నిరంతరం సోషల్ మీడియాలో చర్చకొస్తూనే ఉంది. ఆ సినిమా ఎప్పుడు మొదలు పెడతారు? ఎప్పుడు రిలీజ్ చేస్తారు? అన్న అంశాలపై రకరకాల గెస్సింగ్స్ తెరపైకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ప్రాజెక్ట్ గురించి కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. మూడవ భాగంలో పుష్పరాజ్ తన సామ్రాజ్యాన్ని అంతర్జాతీయ స్థాయికి ఎలా విస్తరించాడు ? ప్రత్యర్థులపై అతని దండయాత్ర ఎలా సాగిందనేది ప్రధానాంశంగా ఉండబోతోందిట. బన్నీ పాత్ర ‘పుష్ప‘ రెండు భాగాలను మించి రెట్టింపు ఎనర్జీతో సాగుతుందని వినిపిస్తోంది. అప్పుడే ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా మొదలైనట్లు సన్నిహిత వర్గాల సమాచారం. ఇప్పటికే హైదరాబాద్‌లో ‘పుష్ప 3‘ కోసం ప్రత్యేకంగా ఒక ఆఫీస్‌ను ఏర్పాటు చేసారట. సుకుమార్ అండ్ టీమ్ ఆఫీస్ అడ్డాగా పని చేస్తోంది. ఈ ప్రాజెక్ట్ కి సంబంధించి సుకుమార్ రైటింగ్ టీమ్ స్పెషల్ గా వర్క్ చేస్తోందట. సుకుమార్ ఆదేశాల మేరకు లీడ్స్ వదిలిన పాయింట్స్ నుంచి స్టోరీ ని బిల్డ్ చేస్తున్నారట. చిత్తూరు జపాన్ కథని ఎలా తీర్చిదిద్దితే బాగుంటుంది అన్న ఐడియా పై స్టోరీ రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది.దీనికి సంబంధించి అవసరం మేర స్పాట్ కు వెళ్లడం..అవసరమైన సమాచారం సేకరించడం వంటివి వెంట వెంటనే జరుగుతున్నాయట. టీమ్ అంతా ఐక్యంగా పని చేయడం కోసమే సుకుమార్ మిగతా సినిమాలతో సంబంధం లేకుండా ‘పుష్ప 3‘ కోసమే ప్రత్యేకంగా ఆఫీస్ తీసినట్లు తెలుస్తోంది. సుకుమార్ పుష్పని ఓ యూనివర్స్ గా మార్చినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. ఇప్పటికే కోలీవుడ్, టాలీవుడ్ లో యూనివర్స్ ట్రెండ్ కొనసాగుతోంది. అందులో ‘పుష్ప‘ పాన్ ఇండియాలో 2400 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన ప్రాజెక్ట్ .కాబట్టి యూనివర్స్ క్రియేట్ చేసినా ఆలోచించాల్సిన పనిలేదు. ‘పుష్ప 3‘ హీరో బన్నీ నే. అందులో ఎలాంటి సందేహం లేదు. 2028లో ఈ ప్రాజెక్ట్ రిలీజ్ అయ్యేలా ప్లాన్ చేస్తున్నారు. ఒక వేళ యూనివర్స్ లోకి తీసుకొస్తే గనుక అక్కడ నుంచి హీరోలే మారే అవకాశం ఉంది. ప్రస్తుతం సుకుమార్ రామ్ చరణ్ తో తెరకెక్కించే సినిమా పనుల్లో బిజీగా ఉన్నాడు. అటు బన్నీ అట్లీ సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నాడు. వీళ్లిద్దరు ఫ్రీ అవ్వడానికి ఎలా లేదన్నా ఏడాదిన్నర సమయం పడుతుంది.






Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com